# భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూ భారతి చట్టం



16లో..

కలెక్టర్ పమేలా సత్పతి


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 29, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


# మావోయిస్టుల అంతం

# ఇక తప్పదా..





కర్రెగుట్టలపైకి చేరకుకున్న భద్రతా బలగాలు

కరిగట్టలపై లాండ్ అయిన హెలీకాప్టర్

మావోయిస్టులను చుట్టుముట్టిన భద్రతా బలగాలు

200 మంది మావోయిస్టులు ఉండే అవకాశం..?

శాంతి చర్చలపై ఊసేఎత్తని మావోయిస్టు ప్రభావిత ప్రభుత్వాలు

కేంద్ర ప్రభుత్వం కనుసన్నల్లోనే ఆపరేషన్

మౌనం వహిస్తున్న మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలు

శాంతి చర్చలు జరపాలని వేడుకోలు

మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరిట మరో లేఖ విడుదల

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఓ వైపు పహల్గా ఉగ్రవాదులకు ఊతం ఇచ్చిన దాయాది దేశం పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోవైపు దేశ ప్రజలు ( మావోయిస్టు)లపై దండకారణ్యంలో మరో యుద్ధ వాతావరణాన్ని సృష్టించింది..గడిచిన వారంరోజులుగా దండకారణ్యంలోని కర్రిగట్టల్లో ఏం జరుగుతుందని దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చాంశనీయంగా మారింది.మావోయిస్టులు ఆయుధాలు వీడి స్వచ్ఛందంగా లొంగిపోవాలని లేదంటే వారి అంతం తప్పదని 2026 మార్చి కల్లా మావోయిజంలేని భారత్ ను చూస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు దఫాలుగా ప్రకటించారు. ఆయన ప్రకటనపై విబిన్న స్వరాలు వినిపించినా నేడు దండకారణ్యంలోని కర్రిగుట్టల్లో జరుగుతున్న దాడులను చూస్తుంటే శత్రుదేశంపై భద్రతా బలగాలు పోరాడుతున్నాయా అన్న సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నారు..గడిచిన వారంరోజులు కరిగుట్టల్లో మకాం వేసిన మావోల అంతమే అంతిమ నిర్ణయంగా విశృత కూబింగ్ జరుగుతుంది..

2 లో..





## పట్టపగలే పత్తి మార్కెట్ యార్డులో
# యువకుని దారుణ హత్య

వివాహేతర సంబంధమే హత్యకు గల కారణమా ?

పెద్దపల్లి, ప్రభాతవార్త :

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పట్ట పగలు స్థానిక పత్తి మార్కెట్ యార్డులో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన పోలం కుమార్ యాదవ్‌ను ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్ కత్తితో మెడపై పొడిచి దారుణంగా హత్య చేశాడు. దీంతో పోలం కుమార్ యాదవ్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్, సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు, బుద్దె మల్లేష్ ఘటన స్థలానికి చేరుకొని నిందితునితోపాటు మరో మహిళను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



2లో..

# కన్నతల్లి కర్కశత్వం



3లో..

నాలుగు ఏళ్ళబాబును చితకబాదిన వైనం

దుబాయ్ వెళ్లిన భర్త

భార్య భర్తల మధ్య ఫోన్లో ఘర్షణ

బాబును చితక బాధేటప్పుడు వీడియో తీసిన పక్కింటి వారు

సఖీ సెంటర్ కు సమాచారం

కౌన్సిలింగ్ చేసి బాబును అమ్మమ్మ ఇంటికి అప్పగింత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రతిరోజు కన్నతల్లి తన కుమారుని కోపంతో కొడుతూ ఉండగా ఇంటి చుట్టుపక్కల వారు వీడియో తీసి సఖి సెంటర్కు తెలుపడంతో తల్లికి కౌన్సిలింగ్ ఇచ్చి బాబును అమ్మమ్మ కు అప్పగించిన సంఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన రామను గత నాలుగు సంవత్సరాల క్రితం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తులసి నగర్ కు చెందిన ఆంజనేయులుకు ఇచ్చి వివాహం చేశారు.

## సివిల్ అసిస్టెంట్ సర్జన్
# డాక్టర్ సరెండర్...



2 లో..

రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్...

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ ను సరెండర్ చేస్తున్నట్లు రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 26న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ..

# మావోయిస్టుల అంతం ఇక తప్పదా..



బలగాలను వెనక్కి రప్పించేందుకు చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సిద్ధం అయ్యింది...కేంద్ర ప్రభుత్వం తో ఆదిశగా చర్చలు జరిపినట్లు తెలిసింది.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్ర హోంశాఖ అంగీకరించలేదు.అవసరమైతే అదునపు బలగాలను ఉపయోగించుకోవాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చెసుకోవాలని ఆదిశగా అడుగులు వేసింది..కరిగట్టలకు సమీపంలో తెలంగాణా చత్తీస్‌గఢ్ ప్రాంతాలలో పెద్దఎత్తున పారామిలిటరీ అదనపు బలగాలను రంగంలోకి దింపింది..దీంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా భద్రతా బలగాలే కనివిన్తున్నారం.అనలం కరిగుట్టలగలో ఏం జరుగుతుంది అన్న ఆందోళన సామాన్య ప్రజానికంలో సైతం ఉత్పన్నం అవుతున్న ప్రశ్న..

## కర్రెగుట్టలపై లాండ్ అయిన హెలికాప్టర్

ఆపరేషన్ కర్రిగుట్టలు చేపట్టి నేటికి వారంరోజుల తర్వాత గట్టలపై హెలికాప్టర్ లాండ్ అయ్యింది.గడిచిన వారంరోజుల వ్యవధిలో భద్రతా బలగాలు గుట్టలపై చేరుకోవడాని పలు రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నారు.భద్రతా బలగాలు అక్కడికి చేరుకున్నాక ఏరియాని తమ ఆధీనంలోకి తీసుకొని హెలికాప్టర్ లాండ్ అవ్వడానికి మార్గాన్ని సులభం చేసారు..దీంతో కర్రిగుట్టలను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు అయ్యింది..కర్రిగుట్టల్లో ని ప్రధాన గుహలు ఒక్కొక్కడినీ తమ ఆధీనంలోకి తీసుకున్న భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి..

## మొదటి పేజి తరువాయి..

## మావోల అంతం ఇక షూరు...

కరిగుట్టల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులతోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు మావోయిస్టు మోస్టు వాండెట్ నేత పిఎల్ జిఏ మొదటి బెటాలియన్ కమాండర్ హిడ్మాతో పాటు మావోయిస్టు సభ్యులు అందరూ ఆ ప్రాంతంలో తలదాచు కున్నారని నిఘా వర్గాల సమాచారం మేరకు సాయుధ బలగాలు డిఆర్జీ ఎస్టీఎఫ్ సిఆర్పీఎఫ్ కోబ్రా బిఎస్ ఎఫ్ బలగాలు 10 వేల మందిని మోహరించింది కేంద్ర ప్రభుత్వం.. ఎత్తైన గుట్టలు కాకులు దూరని కారడవిలో సెర్చ్ ఆపరేషన్ భద్రతా బలగాలకు పెద్ద సవాల్ గా మారింది..గడిచిన వారంరోజుల వ్యవధిలో భద్రతా బలగాలు సాదించిన విజయం పెద్దగా లేదని చెప్పవచ్చును.44 డిగ్రీల ఉష్ణోగ్రత సెర్చ్ ఆపరేషన్ కొనసాగించలేని పరిస్థితి జవాన్ల అనారోగ్య పరిస్థితి ఇటువంటి తరుణంలో

## మావోయిస్టులను చుట్టుముట్టిన బలగాలు

కరిగుట్టల్లో మావోయిస్టులు మకాం వేసిన గుహలను భద్రతా బలగాలు చేదిందినట్లు ఉహగానాలు వినిపిస్తున్నాయి..ఇప్పటికే వారు ఉన్న గుహలను డ్రోన్ల సహాయంతో గుట్టు రాబట్టిన బలగాలు ఆదిశగా అడులుగు వేస్తున్నట్లు



भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)

केंद्रीय कमेटी

प्रेस विज्ञप्ति

दिनांक: 25 अप्रैल 2025

केंद्र व राज्य सरकारों से हमारी अपील है

एक समयसीमा के साथ युद्ध विराम घोषित कर, बिना शर्त शांति वार्ता करें!

[illegible]

तెలుస్తుంది. సుమారు 100 నుండి రెండు వందల వరకు మావోయిస్టులు ఉన్న స్థావరాలను ఇప్పటికే గుర్తించి బలగాలు అక్కడకు చేరుకొనే పక్రియ కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. నేడో రేపో ఆపరేషన్ కరిగుట్టలు ఓ కొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తుంది...

## కగార్ పై రాష్ట్ర ప్రభుత్వాల మోనం..

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కాగార్ పై మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలు మోనం వహిస్తున్నాయి.శాంతి చర్చలకు మీము సిద్ధం అని మావోయిస్టు కేంద్ర రాష్ట్ర కమిటీ సభ్యులు పలు ధపాలుగా విజ్ఞప్తి చేసినా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మోనం వహిస్తున్నాయి.ఆపరేషన్ కగార్ కేంద్ర ప్రభుత్వం కనుసన్నల్లో జరగడంతో ఏం మాట్లడలేని పరిస్థితి రాష్ట్రాల ప్రతిపాదనను కేంద్రం ఏం పట్టించుకోకుండా మావోల అంతమే లక్షంగా ముందుకు సాగడంతో ఆయా ప్రభుత్వాలు ఏంచేయలేని నిస్సాయత స్థితిలో ఉన్నట్లు కనిపిస్తుంది. మరోవైపు మానవ హక్కుల సంఘాలు ఆయా ప్రభుత్వాలను సంప్రదిస్తున్నా ఎటువంటి ప్రయోజనం చేకూడం లేదు.. అపరేషన్ కరిగట్టలు ఒకటి రెండురోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం ఉండటంతోపాటు కేంద్ర బలగాలు మావోలను చుట్టుముట్టడంతో మరో దఫా చర్చల అంశం ప్రస్థావనకు వచ్చింది.మావోయిస్టు కేంద్రకమిటి అధికార ప్రతినిది అభయ్ పేరిట సోమవారం పత్రికలకు లేక విడుదల కావడం సంచలనం కలిగించింది

# పట్టపగలే పత్తి మార్కెట్ యార్డులో యువకుని దారుణ హత్య



## మొదటి పేజి తరువాయి..



మృతుని భార్య పోలం అనిత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తన భర్త పోలం కుమార్ ట్రాక్టర్ నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని, వరుసకు చిన్నమ్మ బిడ్డ అయిన వేల్పుల శైలజతో సన్నిహితంగా ఉంటున్నాడని గమనించిన శైలజ భర్త





వేల్పుల సంతోష్ కొన్ని రోజుల నుంచి తన భర్తతో గొడవ పడుతున్నాడని తెలిపారు. శైలజ కూడా తన తప్పును కప్పి ఉంచుకునేందుకు నా భర్త ఆమె వెంట పడుతున్నాడని చెప్పడంతో సంతోష్ మరింత కోపం పెంచుకున్నాడని, ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం నా భర్తకు ఫోన్ వచ్చాక బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడని తెలిపారు. ఈ క్రమంలో కుమార్ పెద్దపల్లి పత్తి మార్కెట్ యార్డ్‌కు చేరుకోగానే సంతోష్, శైలజ పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న కత్తితో మెడపై బలంగా పొడవటంతో బలమైన గాయామై అక్కడికక్కడే మృతి చెందాడని ఫిర్యాదులో మేరకు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.

# సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సరెండర్...

## మొదటి పేజి తరువాయి..

రామగుండం ఆసుపత్రి పరిశీలన సందర్భంగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆసుపత్రిలో ఎం.ఐ.సి.యూ వార్డు పేషంట్లతో దురుసుగా ప్రవర్తిస్తూ వైద్య వృత్తికే అవమానకరంగా వ్యవహరించడం ఆసుపత్రిలో రోగులకు జరిగే సేవలకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించడం పట్ల జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు.

రోగులతో కూడా దురుసుగా ప్రవర్తిస్తారని అనేక ఫిర్యాదుల ఉన్నాయని, ఎటువంటి సమాచారం అందించకుండా రెండు రోజుల పాటు విధులకు గైర్హాజరు అయ్యారని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ ను సరెండర్ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న డాక్టర్ బి.చంద్రశేఖర్ ను ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమం సంచాలకులకు సరెండర్ చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆటల్లో గెలుపోటములు సహజం



## ముగిసిన గంగపుత్ర భీష్మ క్రికెట్ పోటీలు 2025

## హోరా హోరీగా సాగిన క్రికెట్ మ్యాచ్

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని గీత విద్యాలయం గ్రౌండ్లో గంగపుత్ర భీష్మ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో 10 రోజులుగా కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు సోమవారం ముగిశాయి. హోరా హోరీగా సాగిన క్రికెట్ పోటీలో ఫైనల్లో జగిత్యాల గంగపుత్ర యువజన సేవా సంఘం, కోరుట్ల జట్లు తలపడ్డాయి.ఇందులో కోరుట్ల విజేతగా నిలిచింది.విజేత జట్టుకు రూ.10వేల నగదు కప్,రన్నర్ జట్టుగా గంగపుత్ర యువజన సేవా సంఘం కు రూ.5 వేల నగదు కప్ నిర్వాహకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరు అయి గెలుపొందిన జట్టుకు మేమేంటోను ,10వేల చెక్ ను రన్నర్ జట్టుకు ఐదువేల చెక్ ను అందచేశారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్, ఆర్మూల పవన్ సముద్రాల తిరుపతి, పల్లికొండ రవి,బట్టు రాకేష్, ప్రవీణ్, అరవింద్ కల్లూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నతల్లి కర్కశత్వం

**నాలుగు ఏళ్ళబాబును చితకబాదిన వైనం**
**దుబాయ్ వెళ్లిన భర్త**
**భార్య భర్తల మధ్య ఫోన్లో ఘర్షణ**
**బాబును చితక బాధేటప్పుడు వీడియో తీసిన పక్కింటి వారు**
**సఖీ సెంటర్ కు సమాచారం**
**కౌన్సిలింగ్ చేసి బాబును అమ్మమ్మ ఇంటికి అప్పగింత**





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
ప్రతిరోజు కన్నతల్లి తన కుమారుని కోపంతో కొడుతూ ఉండగా ఇంటి చుట్టుపక్కల వారు వీడియో తీసి సఖి సెంటర్కు తెలుపడంతో తల్లికి కౌన్సిలింగ్ ఇచ్చి బాబును అమ్మమ్మ కు అప్పగించిన సంఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన రామను గత నాలుగు సంవత్సరాల క్రితం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తులసి నగర్ కు చెందిన ఆంజనేయులుకు ఇచ్చి వివాహం చేశారు. కాగా ఆంజనేయులుకు గతంలోనే వివాహం జరిగే ఇద్దరు కుమారులు ఉన్నారు భార్య భర్తలకు మనస్పర్ధలు రాగా ఆంజనేయులు మొదటి భార్యకు విడాకులు ఇచ్చాడు. కాగా ఆంజనేయులు రామాను రెండో వివాహం చేసుకున్నాడు రమ ఆరు నెలల గర్భవతి అయిన అనంతరం ఆంజనేయులు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లాడు. బాబు పుట్టినాక ఆంజనేయులు గల్ఫ్ దేశం నుండి జగిత్యాలకు వచ్చాడు. రెండో భార్య రమాకు అనుమానంతో మొదటి భార్యతో ఆంజనేయులుకు ఇంకా సంబంధం ఉన్నట్లు అనుమానంతో రమకు ఆంజనేయులుకు ప్రతిరోజు ఘర్షణ జరుగుతుండేది. రమ కొద్దిరోజులు తల్లిగారిల్లు అయోధ్య అత్తగారిల్లు జగిత్యాల లో ఉంటూ జీవనం సాగిస్తూ ఉండేది. మళ్లీ మూడు నెలల క్రితం ఆంజనేయులు దుబాయ్ దేశం వెళ్ళినాడు. ఆంజనేయులు దుబాయ్ దేశ వెళ్ళినాక కూడా అమ్మకు ఆంజనేయులకు ఫోన్లో రోజు ఘర్షణ జరుగుతుండేది. కోపంతో రమా బాబును ప్రతిరోజు కొడుతూ ఉండేది. ఇట్టి విషయాన్ని గమనించిన చుట్టుపక్కల వారు రామ మళ్లి బాబును కొడుతుండగా వీడియో తీసి ఆ వీడియోను వైరల్ చేయడంతో పాటు సఖి సెంటర్ కు అందజేసి వివరాలు తెలిపినారు దీంతో సఖి సెంటర్ నిర్వాహకులు రమా ఇంటికి చేరుకొని తల్లి రమను బాబును సఖి సెంటర్కు తీసుకెళ్లి రమకు కౌన్సిలింగ్ ఇచ్చారు అనంతరం బాబును అమ్మమ్మకు అప్పగించారు.

# కొనసాగుతున్న పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడులు

**- రెండు వేరువేరు ఘటనల్లో పోలీసుల అదుపులో 8మంది**
**- 17875ల నగదు,8మొబైల్స్ స్వాధీనం**
**- పేకాట ఆడిన, నిర్వహణ స్థావరాలు ఏర్పాటు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
జగిత్యాల జిల్లారాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైతాపూర్ గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై , జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ని భవానీ నగర్ లో ఒక ఇంట్లో పేకాటపి ఆడుతున్నారన్న సమాచారం మేరకు సోమవారం సీసీఎస్ పోలీసులు దాడి చేసి రెండు ఘటనల్లో 8 గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 17,875/ నగదు,8 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారుఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలతో అక్రమ, అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తు న్నట్ల తెలిపారు ...ఈ యొక్క తనిఖీలో సిసిఎస్ ఎస్.ఐ రవీందర్, కానిస్టేబుల్ లు రమేష్, ఆఫ్రోజ్ కమలాకర్ పాల్గొన్నారు

## అదృశ్యమైన గృహిణి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన తేలుకుంట సుమలత భర్త సురేష్ 31 స,,లు. ఆమె అదృశ్యమైందని జూలపల్లి పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోలీసుల కథనం ప్రకారం సుమలత కు సురేష్ తో 9 సంవత్సరాల క్రితం వివాహమైంది.ఇద్దరు పిల్లలు సంతానం కలరు,భార్య భర్తల మధ్య ఏర్పడిన మనస్పర్ధలు కారణంగా 25.4.2025 రోజున ఉదయం 8 గంటల సమయంలో ఇంట్లో తన భర్తకు,పిల్లలకు చెప్పకుండా ఎటో వెళ్లిపోయింది అని ఇంతవరకు ఆచూకీ లభించలేదని ఆమె భర్త తేలుకుంట సురేష్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలపల్లి ఎస్సై సిహెచ్ సనత్ కుమార్ తెలిపారు.ఎవరికైనా ఆచూకీ తెలిసిన యెడల పోలీస్ స్టేషన్ జూలపల్లి:87126 58670, ఎస్ఐ: 8712656515 నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

## కార్మికుల వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఫిర్యాదు

పెద్దపల్లి, ప్రభాతవార్త:
పెద్దపల్లి మండలం రాంపల్లి పివిసి ఇటుక బట్టీల్లో వలస కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరు కైలాసం సోమవారం ఉమ్మడి జిల్లా కార్మిక శాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. పిల్లలకు పాఠశాల ఏర్పాటు చేయకుండా పని చేయిస్తున్నారని, ప్రశ్నించిన వారిపై దుర్భాషలాడుతున్నారని ఫిర్యాదులో తెలిపారు. వెంటనే విచారణ జరిపి, పివిసి ఇటుక బట్టీ యాజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలువాల ప్రశాంత్, ఆరేపల్లి క్రాంతి కుమార్, కండె కరుణాకర్ పాల్గొన్నారు.

## వుషూ పోటీల్లో సత్తా చాటిన క్రీడా కారులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 26, 27, 28 తేదీల్లో సిరిసిల్ల పద్మనాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన 3వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్, జూనియర్ వుషూ ఛాంపియన్ షిప్, 2వ సీనియర్ వుషూ ఛాంపియన్ షిప్ పోటీల్లో గోదావరిఖనికి చెందిన క్రీడాకారులు సత్తా చాటారు. సాండా (ఫైటింగ్) విభాగంలో కె.విష్ణువర్ధన్, ఎస్.శ్రావ్యంజలి, వి.రూత్విక్, ఎం.హర్ష, వి.సిద్దార్థ్, ఎండి.అమానుల్లాప్, ఎస్.సాయిశ్రీతిక్, పి.సంహిత్, వై.అరుషి, డి.శ్రీమాన్, బి.ఉధంతిక, డి.హరిహరన్, బి.శ్రీహాస్, శ్రీకర్, థౌలు (కాటాస్ ) విభాగంలో సుష్మ, నవీన, వైష్ణవి, సాత్విక్‌లు మంచి ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. వీరు నేషనల్ పోటీలకు ఎంపికయ్యారని పెద్దపల్లి వుషూ జనరల్ సెక్రటరీ కుమార్, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ ఉమర్ తెలిపారు.

## ఆర్జీ I క్రీడా మైదానంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:
డబ్ల్యూపిఎస్ అండ్‌జిఎ (వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, మాజీ ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రభావిత ప్రాంత పిల్లలకు స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం నెల రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని అధికార ప్రతినిధి డి.కిరణ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ సోమన్ పల్లి గ్రామానికి చెందిన కోరండ్ల సంతోష్ రెడ్డి తండ్రి పేరు తిరుపతిరెడ్డి 37 సంవత్సరాలు అప్పుల బాధతో మద్యానికి బానిసై ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో తన వ్యవసాయ పొలం దగ్గర పురుగుల మందు తాగడంతో అది గమనించిన స్థానికులు అతని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి చికిత్స పొందుతూ మరణించాడు మృతుడి భార్య కోరండ్ల సునీత ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని విఠల్ నగర్‌కు చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి జంగ మల్లయ్య సోమవారం ఉదయం తన ఇంట్లోని రేకుల షెడ్‌కు పైపునకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మల్లయ్య భార్య అనారోగ్యంతో చనిపోగా, మనస్థాపానికి గురయ్యాడని, కూతురు వద్దకు, కొడుకు వద్దకు వెళ్లకుండా ఇంట్లో ఒకడే ఉంటున్నాడని, ఈ క్రమంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మల్లయ్య పెద్ద కూతురు ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ రమేష్ తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

**అరెస్ట్ వివరాలను వెల్లడిస్తున్న గోదావరిఖని ఎసిపి మడత రమేష్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రభుత్వ నిషేధిత గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు గోదావరిఖని ఎసిపి మడత రమేష్ తెలిపారు. కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడిరచారు. కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామ శివారులోని రాజేందర్ నగర వద్ద ముగ్గురు వ్యక్తులు రెండు కిలోల గంజాయి తరలింపుకు సిద్ధంగా ఉన్న వారిని పక్క సమాచారం మేరకు కమాన్‌పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్ దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చింతూరు మండల కేంద్రం చెందిన సవలం మల్లేష్, జగిత్యాల జిల్లా గుడిసెలపేట చెందిన అలక సందీప్, మద్దెల హరీష్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి అమ్మితే తమకు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు, కమాన్ పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్, ఎఎస్ఐ బాలాజీ నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ శాంతి యాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త:
జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన మారణకాండలో మరణించిన మృతులకు సంతాప సూచకంగా గోదావరిఖనిలో బిఎస్‌జి రామగుండం ఏరియా స్కౌట్స్ అండ్ గైడ్స్ సుమారు 50 మంది కొవ్వత్తులతో శాంతి యాత్ర నిర్వహించారు. స్థానిక బెడెన్ పావల్ పార్క్ నుంచి ప్రధాన చౌరస్తా వరకు ఈ యాత్ర చేపట్టారు. ముష్కరుల దాడిని హేయమైన చర్యగా ముక్తకంఠంతో ఖండిరచారు.ఈ కార్యక్రమంలో స్కౌట్స్ ఉద్యమ బాధ్యులు సీనియర్ పిఓ హనుమంత రావు, స్కౌట్స్ యూనిట్ లీడర్స్‌తోపాటు బుచ్చయ్య, దొడ్డి కుమార్, కుమార్, సాంబయ్య, అంజయ్య, గట్టు మల్లు, దేవేందర్, రాజయ్య, గైడ్ కెప్టెన్లు లక్షి ్మ కుమారి, విజయ, స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు మేలు.జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

మేడిపల్లి, ప్రభాతవార్త :

మేడిపల్లి మండలంలోని రైతు వేదికలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూభూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలక మైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చు కోవాలన్నారు. పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందన్నారు.భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ స్థానం అందుబాటులో ఉంటుందన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వార సత్వం, వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్



గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తు లో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగు తుందని అన్నారు. భూ భారతి లో సులభమైన మోడల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆపిల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని



అన్నారు. అనంతరం మేడిపల్లి మండలంలోని కొండాపూర్, కాచారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జివాకర్ రెడ్డి, మేడిపల్లి మండల్ తహసీల్దార్ వసంత, ఎంపీడీవో. పద్మావతి, ఏఓలు సాజిద్, అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ యాదవ్, రెవెన్యూ అధికారులు,మాజీ జడ్పీటీసీ కుండరపు జలెందర్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, రమేష్ రెడ్డి, ముస్కెం జలేందర్, భక్కురి నరేష్, కార్యకర్తలు, రైతులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

భీమారం, ప్రభాతవార్త

ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ రూ. 60వేలు, పిడుగు లక్ష్మీ మ్రాజిరెడ్డి రూ. 60వేలు, పిడుగు పుష్పలత రూ. 47వేల 5వందలు, కొత్తకొండ కాశీరాం రూ. 8వేల సీఎం సహాయనిధి చెక్కులను భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు



తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కొత్తపల్లి అజయ్,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్,ఫ్యాక్స్ చైర్మన్ కానుగంటి శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ ఎండి మబ్బుల్, అంగడి ఆనంద్, కొత్తపల్లి కిరణ్, అడ్లగట్ట ప్రేమ్,చెక్కపెల్లి సంజీవ్,బొమ్మెన ప్రశాంత్ పాల్గొన్నారు...

# వరి కొయ్యలు కాల్చడం పర్యావరణానికి నష్టం

మేడిపల్లి, ప్రభాతవార్త :



వరి కొయ్యలను కాల్చడం రైతులకు, పర్యావరణానికి నష్టమని మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చడం వలన పంటకు అవసరమయ్యే జీవ రాశులు, నేల స్వభావం పారిపోతాయని, చాలా సమయాలలో పర్యావరణ కాలుష్యం తోపాటు అగ్ని ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే పరిస్థితులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్, గిర్దవర్ రమేష్, ఏఈవో లు సురేందర్ నాయక్, మంజుల,రైతులు పాల్గొన్నారు.

# ఎస్.జీ.ఎఫ్ జాతీయస్థాయి బాక్సింగ్ కోచ్ గా రమేష్

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జీ.ఎఫ్) జాతీయ స్థాయిలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బాక్సింగ్ టీంకు కోచ్ గా వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన మామిడిపెల్లి రమేష్ ఎంపికయ్యారు. ఈ నెల 30 నుండి మే 5 వరకు ఢిల్లీలోని ఛత్రసల్ స్టేడియంలో జరిగే 68వ (ఎస్.జీ.ఎఫ్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొనే యు19 బాలికల బాక్సింగ్ టీంకు కోచ్ గా రమేష్ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా రమేష్ ను పలువురు అభినందించారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి.

ప్రజావాణికి 53 దరఖాస్తులు.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 53 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20, గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 06, ఇతర శాఖలకు సంబంధించినవి 19 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## రక్తదానం చేసిన కోరుట్ల సేవాదళ్ సభ్యులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని శివసాయి హాస్పిటల్ లో పట్టణానికి చెందిన కసుల గంగు బాయి చేరింది. ఆమెను పరీక్షి ంచిన వైద్యులు అత్యవసర ఆపరేషన్ నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం తెలిపారు. విషయం తెలిసిన కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు సేవాదల్ సహాయ కార్యదర్శి ..జిల్లా ఉదయ్ 8వ సారి,అదేవిధంగా భూతం భీమయ్య 13 వసారి తమ రక్తాన్ని దానం చేసి ఆదుకున్నారు.అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకులను ఆసుపత్రి వైద్యులు, రోగి బంధువులు, సేవాదళ్ అధ్యక్షుడు నాగరాజు అభినందించారు.

## మాదిగలకు 9!! రిజర్వేషన్ కల్పించడం పట్ల హర్షం

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ లకు పంపిణీ 9!! రిజర్వేషన్ కల్పించడం హర్ష వ్యక్తం చేస్తూ స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా పిడమర్తి రవి కోరుట్ల రాగా మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ మ్నారాయణ ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో మాదిగ సంఘ నాయకులు చిట్యాల కిరణ్, కట్ట మహేందర్, వంక గంగాధర్, బొలె పురుషోత్తం, తెడ్డు రాజం, మోర్తాడ్ రాజ శేఖర్, తాళ్లపల్లి మనోజ్, కల్లేపల్లి కళ్యాణ్, చిట్యాల లచ్చయ్య, సందీప్,అశోక్, రమేష్, , కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన నరేష్ రెడ్డి

భీమారం, ప్రభాతవార్త



బీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని టిపిసిసి గల్ఫ్ కన్వీనర్, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కొత్తపల్లి అజయ్,ఎండి సయ్యద్,ఎండి మబ్బుల్, కానుగంటి శ్రీనివాస్,కొత్తపల్లి కిరణ్,అంగడి ఆనంద్, అడ్లగట్ట ప్రేమ్,బొమ్మెన ప్రశాంత్,చెక్కపెల్లి సంజీవ్ తదితరులున్నారు.

# నియమ నిబంధనలను పాటించని విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ జగిత్యాల ఆధ్వర్యంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న జగిత్యాల ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో పుస్తకాలను అమ్ముతూ విద్యను పూర్తిగా వ్యాపారంగా మారుస్తున్నారని మండి పడ్డారు. జిల్లా వ్యాప్తంగా మరికొన్ని పాఠశాలలు అనుమతులు లేకుండానే నడుస్తున్నాయని విద్యాధికారి పట్టించుకోకపోవడం బాధాకర మన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులను మానసి కంగా ఇబ్బందులు పెట్టే విధంగా అడ్మిషన్ నిర్వహిస్తూ ముందస్తు ఫీజులను దండుకుం టున్నారు. కళాశాలలకు సెలవులు వచ్చినప్పటికీ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ఇష్టానుసారంగా వేసవిలో కూడా తరగతులు నడిపిస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని తెలియజేశారు. దీనిని పట్టించుకోకుండా ఇంటర్ జిల్లా విద్యాధికారి చోద్యం చూస్తున్నారు అని ఆరోపించారు. స్థానికంగా ఉన్న ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలు స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ రాలేదని విద్యార్థుల వద్ద నుండి 5000 ఫీజులు వసూలు చేస్తూ ఫీజ్ చెల్లిస్తేనే ఎగ్జామినేషన్ ఫీజు తీసుకుంటామని అలాగే సర్టిఫికెట్లు తీసుకునేటప్పుడు విద్యార్థుల వద్ద నుండి అధిక ఫీజులు వసూలు చేస్తు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. యూనివర్సిటీ నియమ నిబంధనలు మాకు వర్తించవని, ఫీజులు చెల్లించి తీరాల్సిందేనని, విద్యార్థుల వద్ద నుండి ఫీజులు వసూలు చేస్తున్నారు. దీనిపైన వెంటనే యూనివర్సిటీ అధికారులు ఉన్నత అధికారులు స్పందించి పేద బడుగు బలహీన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే దిశగా సంబంధిత ప్రైవేట్ డిగ్రీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో తప్పకుండా ఉద్యమాలను నిర్వహిస్తామని విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు వెనకడుగు వేయబమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాదవేణి సునీల్, నగర కార్యదర్శి కుందారపు.రాజు, జోనల్ ఇంచార్జ్ రాపాక నిఖిల్, నగర సంయుక్త కార్యదర్శి మనోజ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల ఉపాధ్యాయ సమస్యల పై నిలదీస్తాం

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి**

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:

నిరుద్యోగుల ఉపాధ్యాయ సమస్యల పై శాసనమండలిలో నిలదీస్తామని పట్టభద్రుల యయల్ సి చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని వాల్మీకి ఆవాసం విద్యాలయానికి వచ్చిన ఆయనను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మానిఫెస్టో లో పేర్కొన్న విధంగా నిరుద్యోగ యువతకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి చెల్లించాలని, ఉపాధ్యాయులకు రావాల్సిన డి.ఏ.లు పెండింగ్ బిల్లులు సత్వరమే ఇచ్చేందుకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మండల, జిల్లా విద్యాశాఖ అధికారుల పోస్టులు ఇంచార్జీ లతో నెట్టుకొస్తున్నారని, ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతులు ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందిన వారికి అందజేయాల్సిన ఆర్థిక ప్రయోజనాలు సైతం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయడం లేదని అన్నారు. నిరుద్యోగ, ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం పదవీవిరమణ పొందుతున్న ఉపాధ్యాయులు కె.నర్సింగరావు, యల్ యఫ్ హెచ్ం సంగం జయ లను ఆయన



సన్మానించారు. ఈ సమావేశం లో తపస్ జిల్లా శాఖ అధ్యక్షుడు బి.దేవయ్య, ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్ రావు రాష్ట్ర బాధ్యులు అయిల్నేని నరేందర్ రావు జిల్లా బాధ్యులు మహిపాల్ రెడ్డి చెరుకు మహేశ్వర శర్మ, కె.రఘునందన్ జి.వి. రామకృష్ణ. ఆవాసవిద్యాలయ బాధ్యులు నందెల్లి మదన్ మోహన్ రావు మహిళా నాయకులు మెన్నెని నీలిమ పాల్గొన్నారు

# ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి టీజీఈ జెఏసి ఆధ్వర్యంలో కొవ్వతులతో నివాళులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడి లో మరణించిన వారికి టీజీఈ జేఏసీ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో టీజీఈ జెఏసి జగిత్యాల జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రవిబాబు ల ఆధ్వర్యంలో సోమవారం ఉద్యోగులు జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో ఉగ్రవాదుల దాడి లో చనిపోయిన భారతీయులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీమతి బి.ఎస్.లత మాట్లాడుతూ భారతీయులపై ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత బాధాకరమని చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని మరియు ఉగ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలని తెలపడం జరిగినది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కోచైర్మన్ ఎండీ. వకీల్, ఏ ఓ షాదబ్ హకీమ్, తహసీల్దార్ కిషన్, డిఎస్ సిడిఒ రాజ్ కుమార్, , కో చైర్మన్ లు చంద్రయ్య, ఏ.శ్రీనివాస్, ఎన్నం రామ్ రెడ్డి, హరి అశోక్ కుమార్, తుంగూరి సురేష్, గంగ నర్సయ్య, రామ్ చంద్రం, మహేష్, కో కన్వీనర్ లు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, వేణు, భైరం హరి కిరణ్, నరేందర్, గవర్దన్, రవీందర్, సంతోష్, ఫైనాన్స్ సెక్రటరీ సాహెద్ బాబు, జాయింట్ సెక్రెటరీలు మహమూద్, రవీందర్, సుగుణకర్, రాజేందర్, రాజేశం, విశ్వనాథం, రవి కుమార్, సంపత్, యాకుబ్, నారాయణ, అరుణ, రాజేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ బాల్లపల్లి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి తల్లి పెద్దిరెడ్డి లక్ష్మి అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం నాయకులు అడువాల లక్ష్మణ్ చేట్పల్లి సుధాకర్ గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు



# పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన వెంకటేష్ గౌడ్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి పదో న్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.

జగిత్యాల వార్త

# మాజీ మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



శ్రీ రాధా రుక్మిణి సత్యభామా సమేత శ్రీ మదన వేణుగోపాలస్వామి వారి పంచాహ్నిక ధ్వజారోహణ తిరుకళ్యాణ బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను వేద పండితులు శ్రీమాన్ నంబి వేణు గోపాల స్వామి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసి అందజేశారు. ఈమేరకు వేణుగోపాలస్వామి జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో కలిసి ఈ ఆహ్వాన పత్రికను అందజేశారు

# గాయపడ్డ గీత కార్మికుడి పరామర్శ

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు పులి మురళి గౌడ్ ప్రమాదవశాత్తు ఆదివారం తాటి చెట్టుపై నుండి పడి గాయపడగా జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పొందుతున్న విషయాన్ని మండల కార్యకర్తల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గాయపడిన గీత కార్మికుని ఆసుపత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ప్రభుత్వం తరపున కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.మహేష్, నాయకులు గిరి నాగభూషణం, అడువల లక్ష్మణ్, నారపాక రమేష్, చెట్పల్లి సుధాకర్, హరీష్, ప్రభాకర్, నాగెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో గల శివ సాయి ఫంక్షన్ హాల్ లో సోమవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస ప్రభుత్వ పాఠశాలలో 1991 సంవత్సరం చదువుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పొలాస హై స్కూల్ 1991 సంవత్సర కాలంకు చెందిన ప్రధానఉపాధ్యాయులు సమియోద్దీన్ అధ్యక్షత వహించగా మొదటగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించిన అనంతరం పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు మరియు పదవ తరగతి విద్యార్థి బృందంలో చనిపోయిన మిత్రులకు శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. గురువులను శాలువాలతో సన్మానిస్తూ మెమొంటోలతో గౌరవించడం జరిగింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడుతూ అప్పుడు చదువుకున్న కాలంలో జరిగిన తీపి చేష్టల్లో చిలిపి పనుల గుర్తు మాట్లాడుతూ కార్యక్రమం అంతయు ఆహ్లాదకరంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు భాస్కరరావు, సుధాకర్, మనోహర్ రావు, కాళిదాస్, శ్రీమతి నాగలక్ష్మి, విద్యార్థులు మండలోజు అక్షరప్రసాద్, ముద్దం చంద్రశేఖర్, మెల్ల రవీందర్, అర్వపల్లి వేణుగోపాల్ శ్రీమతి నాగరాణి, సత్యవతి, లక్ష్మి, శారద, పలువురు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పబ్లిక్ రోడ్డును కబ్జా చేసిన పట్టించుకోని పంచాయతీ అధికారులు

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం మొగిలిపేట ఎస్సీ కాలనీలోని పబ్లిక్ రోడ్డును కబ్జా చేశారంటూ గ్రామపంచాయతీ ఎదుట కాలనీవాసులు ఆందోళనకు దిగారు, మొగిలిపేట గ్రామంలో సుమారుగా 40 సంవత్సరాల క్రితం నుంచి ఉన్న పబ్లిక్ రోడ్డును కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారంటూ గత ఏడు నెలల క్రితం నుండి పంచాయతీ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన, దరఖాస్తులు ఇచ్చిన ఎవరూ పట్టించుకోలేదని, ప్రజావాణిలో మొరపెట్టుకున్న మా వాణి ఎవరు వినలేదని, మొగిలిపేట ఎస్సీ కాలనీవాసులు మరియు ఇందిరా గాంధీ దళిత మహిళా సంఘం సభ్యులు గ్రామపంచాయతీ ముందు ఆందోళనకు దిగారు, పంచాయతీ అధికారులు కబ్జాదారులకు సహకరిస్తున్నారని, ఎలాంటి అనుమతులు లేకుండానే పబ్లిక్ రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మాణం చేసిన పట్టించుకోవడం లేదని, గోడ నిర్మాణం ఆపండి అని ఎన్ని దరఖాస్తులు ఇచ్చిన పట్టించుకోలేదని వాపోయారు, 40 సంవత్సరాల క్రితం నుండే పబ్లిక్ నడవడానికి గటేరు పైన కల్వర్టు నిర్మించడం జరిగిందనీ,రోడ్డుకు ఇరువక్కల స్తంభాలు వేసి వైరు లాగడం కూడా జరిగిందని,సగం ఊరు ప్రజలు అదే రోడ్డు వెంట రేషన్ షాప్ లకు వెళ్లేవారమని,బ్యాంకు, బస్టాండుకు వెళ్లేవారమని,అనుమతులు లేకుండా గోడ నిర్మాణం చేయడం వల్ల రోడ్డు లేకుండా పోయిందని బాధ వ్యక్తం చేశారు, అనుమతులు లేకుండా పబ్లిక్ రోడ్డుకు అడ్డంగా కట్టిన గోడను కూల్చివేసి పబ్లిక్ రోడ్డును యధావిధిగా చేసి ఇవ్వాలని గ్రామపంచాయతీ ముందు ఆందోళనకు దిగారు, ఇందులో కాలనీవాసులు ఇందిరా గాంధీ దళిత మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు అధికార దాహం తప్ప..కనబడని అభివృద్ధి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బెజ్జారపు శ్రీనివాస్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రజలను బిఆర్ఎస్ కుటుంబం నీళ్లు,నిధులు, నియా మకాల పేరుతో వంచిం చారని, వారికి అధికార దాహం తప్ప. .తెలంగాణ లో చేసిన అభివృద్ధి కనబడటం లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిజ్జరపు శ్రీనివాస్ అన్నారు.పట్టణంలో సోమ వారం ఆయన విలేకరులతో మాటా్డుతూ.. లిక్కర్ స్కామ్ కవిత, కేసీఆర్ కుటుంబం తెలంగాణలో దొంగల్లా దోచు కున్న సొమ్ముతో రజతోత్సవ సభలు నిర్వహిస్తు న్నారని అన్నారు. బిఆర్ఎస్ నేతలు పంచే పైసలను తీసుకోండి..ఆ సొమ్ము తెలంగాణ ప్రజల నుంచి దోచుకుందేనని,కల్ల బొల్లి మాటలు చెప్పి మళ్ళీ అధికారంలోకి రావాలని కేసీఆర్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సీఎం రేవంత్ రెడ్డి పాలన గురించి మాట్లాడ టానికి బిఆర్ ఎస్ నేతలకు అర్హత లేదని, కాంగ్రెస్ సంక్షేమ పథ కాలు, అభివృద్ధి చూశాక విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశం ఆశ్చర్య పోయేలా సన్న బియ్యం పంపిణీ,కేజీ టు పిజి విద్య, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌తో ఇంటర్నేషనల్ స్టాండర్డ్ విద్యా సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. బిఆర్ఎస్ హయంలో లక్షన్నర కోట్లు పెట్టిన కాళేశ్వరం కుప్ప కూలిందని, కాంగ్రెస్ పార్టీ హయంలో ప్రవేశ పెట్టిన ప్రాజెక్టులను బిఆర్ఎస్ ఎందుకు పట్టించుకో లేదని,తెలంగాణ ఏర్పాటు విషయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని తెలిపారు. బడ్జెట్ లో 3 లక్షల కోట్లు ఉంటే 70 వేల కోట్లు రైతులకు కాంగ్రెస్ సర్కార్ కేటాయిస్తుందని, కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమం ప్రభుత్వం అన్నారు.25 లక్షల మందికి రుణ మాఫీ జరిగిన రైతులు..ఉచిత బస్సులో ప్రయాణించే మహిళలు..ఉచిత కరెంటు లబ్ధి దారులు...సన్న బియ్యం పంపిణీ తో లబ్ధి పొందుతున్న వారు ఆలోచిస్తారు,నాలుగు ఎకరాల వరకు రైతు రుణ మాఫీ జరిగింది అని అన్నారు.

# .మాజీ ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన శిలాఫలకాలను వెంటనే తొలగించాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



తప్పుడు ధ్రువ పత్రాలతో ఎమ్మెల్యేగా ఎన్నికైన వేములవాడ నియోజక వర్గం మాజీ శాసన సభ్యుడు చెన్నమనేని రమేష్ బాబు ఏర్పాటు చేసిన శిలాఫలకాలను వెంటనే తొలగించాలని యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు న్యాత నవీన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా, ఎన్నికల కోడ్‌ను దిక్కరిస్తూ లక్షలాది ప్రజలను మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు మోసం చేశారని అన్నారు. ప్రజాధనంపై అప్పనంగా వ్యక్తిగత ప్రచారం కోసం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. వెంటనే ఆయన చేసిన పరిపాలన కాలంలో ఉన్నటువంటి శిలాఫలకాలను తొలగించి, రాజ్యాంగ విలువలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కావడం వెంకటేష్, మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్, టౌన్ ఉపాధ్యక్షులు బొమ్మ తిరుపతి, గోపి గౌడ్, అక్కి సునీల్, ఇర్ఫాన్ షేక్, దయ్యాల జన్, దినేష్ గౌడ్, అరుణ్, వినయ్, జాన్ తదితరులున్నారు.

# ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి గ్రామ,పరిసర ప్రాంత విద్యార్థులకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వేసవికాలం ఉచిత శిక్షణ శిబిర తరగతులు సోమవారం రోజున ప్రారంభం అయ్యాయి.ఇట్టి శిబిరంలో వేదిక్ మ్యాథమెటిక్స్ స్పోకెన్ ఇంగ్లీష్ మెరిటేషన్ యోగ వివేక మెమరీ ట్రైనింగ్ మైండ్ గేమ్స్ పజిల్స్ మొదలగు వాటిలో రామకృష్ణ వివేక సేవాసమితి కరీంనగర్,మెమోరీ చేంజ్ అకాడమీ కరీంనగర్ వారిచే శిక్షణను ఇవ్వడం జరుగుతుందని ఇట్టి శిబిరం ప్రతిరోజు మధ్యాహ్నము మూడు గంటల నుండి 6 గంటల వరకు 30 రోజులపాటు కొనసాగుతుందని ఈ సందర్భంగా న్యూ లియోస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాహిర్ పాషా తెలిపారు.ఈ కార్యక్రమం లో రామకృష్ణ వివేకా సేవా సమితి ఆచార్యులు విజయ్, ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి,నాగరాజు,ప్రసాద్, రాజిరెడ్డి,విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనంపై నుండి పడి వివాహిత మృతి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలం లోని జగ్గాసాగర్ వడ్డెర కాలనీ కి చెందిన దండుగుల లస్మవ్వ(44)ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి జారి పడి మృతిచెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. భర్త నర్సయ్య వాహనం నడుపు తుండగా.. వెనకాల కూర్చొని వెళుతున్న సమ యంలో.. ప్రమాదవశాత్తు ఆమెకు తీవ్రగా యాలవగా, కుటుంబ సభ్యులు వెంటనే మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా..అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# వైద్యాధికారినిపై పెట్టిన తప్పుడు కేసును వాపస్ తీసుకోవాలి

## తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ (హెచ్1) యూనియన్ అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మణ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లా వైద్యాధికారినిపై పెట్టిన తప్పుడు కేసును వెంటనే వాపస్ తీసుకోవాలని తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ (హెచ్1) యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి ఆలూరి సీతారామయ్య డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. విధి నిర్వహణలో భాగంగా గోదావరిఖనిలోని ప్రైవేట్ ఆసుపత్రి తనిఖీ సందర్భంలో జిల్లా వైద్యాధికారినిపైనే దుర్భాషలాడి అధికారినిపైనే కేసు పెట్టడాన్ని వారు తప్పు బట్టారు. వైద్యాధికారినికి ఆసుపత్రి యాజమాన్యం బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ఆమెపై పెట్టిన తప్పుడు ఫిర్యాదును వాపస్ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ వాడడం తప్పని, ప్యాక్షనిస్టుల్లా వ్యవహరిస్తూ అధికారులను బెదిరింపులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆసుపత్రి యాజమాన్యంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ సలహాదారులు శ్రీనివాస్ వినీత్, సంపూర్ణ, ఉపాధ్యక్షులు అట్రెం నాగమణి, సరస్వతి, వసంత, లక్ష్మీ ,, వీరేశం, శోభారాణి, ఎల్జిబెత్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# పహల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళులు

మల్లాపూర్ ప్రభాతవార్త:



జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పర్యాటకుల ఆత్మ శాంతి చేకూరాలని కోరుతూ మల్లాపూర్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ముస్లిం మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, నాయకులు బషీర్, తక్కియుద్దీన్, బాబా ఫరీద్, సల్మాన్, మహబూబ్, షబ్బీర్, మహమ్మద్ రఫీ, అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ప్రవీణ్‌ను సన్మానించిన కమిషనర్,మున్సిపల్ సిబ్బంది

మెట్‌పల్లి అర్బన్ ప్రభాత వార్త:



మున్సిపల్ కార్యాలయంలో హెల్త్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎన్ ప్రవీణ్ కుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ గా ప్రమోషన్ పై నిర్మల్ జిల్లా కేంద్రానికి బదిలీపై వెళ్తున్నందున ఎన్ ప్రవీణ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో వివిధ శాఖల మున్సిపల్ అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం కమిషనర్ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి టిపిఓ రాజేంద్రప్రసాద్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఆర్ఐ అక్షయ్ జే ఓ రమేష్ సీనియర్ అకౌంటెంట్ చైతన్య ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ మెప్మా టిఎంసి సోబిడి శివ మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు

# రహదారులపై వ్యాపారాలు నిర్వహించవద్దు

## మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలో రహదారులపై ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఏవైనా వ్యాపారాలు నిర్వహిస్తే జరిమానా విధించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో పట్టణంలోని నేషనల్ హైవే రోడ్లపై పండ్ల వ్యాపారం చేస్తూ ప్రజలకు ఇబ్బంది చేస్తున్నందున వారికి రూ 2000/జరిమానా విధించడం జరిగిందన్నారు.అలాగే దుకాణంలో ఉండే వస్తువులను బయటపెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించినా చర్యలు తీసుకోబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ముజీబ్, నాయక్,మహిపాల్,లింబయ్య పాల్గొన్నారు.



# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**జిల్లా ఎస్పీ బి గీతే మహేష్**

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ బి గితే మహేష్ స్వీకరించారు. ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం



బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# కరాటేలో ఉపాధ్యాయునికి ద్వితీయ స్థానం

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

వ్యవస్థాపకులు సిహెచ్ మదనయ్య అధ్యక్షతన కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్ పోటీలు సోమవారం నిర్వహించారు. హైదరాబాద్ లోని నాగోల్ లో జరిగిన పోటీలలో పెద్దలింగాపూర్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు కొమ్ము రమేష్ కు బ్లాక్ బెల్ట్ లో ద్వితీయ స్థానం సంపాదించారు. తెలంగాణ మరియు మహారాష్ట్ర లకు చెందిన దాదాపు 30 మంది బ్లాక్ బెల్ట్ మాస్టర్లు హాజరయ్యారు. ఈ విభాగంలో గ్రాండ్ మాస్టర్ మదనయ్య గారి ఎగ్జామినిలో స్పారింగ్, కటాస్, కర్ర సాము, నాంచాక్, తల్వార్ విభాగాలలో పోటీలు నిర్వహించి, విజయం సాధించిన మాస్టర్ల కు వివిధ హోదాలలో బెల్టులు ప్రధానోత్సవం చేశారు. అందులో భాగంగా కొమ్ము రమేష్ కు బ్లాక్ బెల్ట్ విభాగంలో ద్వితీయ ర్యాంకు సాధించారు. ఇంటర్మీడియట్ నుండి



ప్రారంభమైన మార్షల్ ఆర్ట్ ప్రస్తావన అంచలంచలుగా విజయాలను సాధిస్తూ ముందుకు సాగడం సంతోషాన్ని ఉందన్నారు. ఇండియన్ గ్రాండ్ మాస్టర్ సిహెచ్ మదనయ్య మరియు సంస్థ కార్యదర్శి అలుగునూరి రాజారావు,రవి,అంజన్న,పురుషోత్తం,సుధాకర్, మానుపాటి రాజయ్య, మహేందర్ కుమార్ యాదవ్ లకు రమేష్ ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ చాటిన క్రీడాకారులు

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



.ఆముచూర్ ఉషా రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ రాజన్న సిరిసిల్ల జిల్లా లో 26,27,28 తేదీల్లో మూడు రోజులు నిర్వహించారు.ఈ పోటీలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు.జిల్లా నుండి 47 కేజీల విభాగంలో తన్వ ఫైట్ తిప్పర వేణి స్వప్న రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం సాధించారు. అలాగే జూనియర్ 30 కేజీల విభాగంలో తావ్ షావ్ ఫైట్ విభాగంలో బొల్లాజీ ఆదిదేవ్ రెండవ స్థానం సాధించాడు.ఉత్తమ ప్రతిభ చాటి మెడల్స్ అందుకున్న తల్లి, కొడుకులను రాష్ట్ర నిర్వాహకులుమార్షల్ ఆర్ట్స్,మాస్టర్స్,కోచ్ బొల్లాజీ శ్రీనివాస్ లు అభినందించారు.

# ప్రైవేట్ వ్యక్తుల చేతులలో ఇందిరమ్మ ఇండ్లుఖీ

*.ముస్తాబాద్ ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖఇందిరమ్మ ఇండ్లుఖ పథకం లక్ష్యం నిరాశ్రయులు , ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు భద్రమైన గృహాలను అందించడం.అయితే, ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో ఈ పథకం అసలైన గమ్యాన్ని త్రుటిలో తప్పిస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కమిటీ లో జరిగిన లబ్ధిదారుల జాబితాలో అర్హత లేని వ్యక్తులు ఎంపికై ఉండటంతో అసలైన నిరుపేదలకు గృహ కల నెరవేరకుండా పోయిందని బిఆర్ఎస్ నాయకుడు బైతినవీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజాప్రతినిధులు , కమిటీ సభ్యులు ప్రత్యక్ష ప్రమేయంతో లబ్ధిదారుల ఎంపికను వక్రీకరించారని ఆరోపించారు.. ఇందిరమ్మ ఇండ్లు ఉద్దేశం అసలైన నిరుపేదలకు గృహాలు కల్పించడం. వాస్తవ సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని స్పష్టం చేసినా, నేలమీద జరుగుతున్న పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది. కమిటీల సిఫార్సుల ఆధారంగా మాత్రమే ఎంపికలు జరుగుతున్నాయని అన్నారు.ప్రస్తుత విధానాన్ని కొనసాగిస్తే పథకం అసలు ఉద్దేశం తారుమారు అవుతుందని అన్నారు.జిల్లా సంబంధిత అధికారులు వెంటనే దొరుకుతున్న అవకతవకలపై స్పందించి, సర్వే ప్రక్రియను పునఃసమీక్షించి, అర్హులైన వారికి గృహాలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.

# నేడే రాజీవ్ యువ వికాసం బి సి కార్పొరేషన్ దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు

**ముగిసిన ఎస్సి కార్పొరేషన్ దరఖాస్తుల పరిశీలన,,,**

**ఎస్సి కార్పొరేషన్ దరఖాస్తులు మొత్తం 279,,ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు 239 మంది,**

*,వీర్లపల్లి ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతి యువకుల కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఎస్సి కార్పొరేషన్ దరఖాస్తు దారులకు సోమవారం రోజు ఇంటర్వ్యూలు ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తుల పరిశీలన చేసి ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు ఎస్సి కార్పొరేషన్ మొత్తం దరఖాస్తులు 279, హాజరైన లబ్దిదారులు 239 అని అన్నారు ఈ సందర్భంగా ఎంపిడిఓ అబ్దుల్ వాజీద్ మాట్లాడుతూ తేది 29/04/2025 మంగళవారం రోజు బి సి కార్పొరేషన్ దరఖాస్తుల పరిశీలన ఉదయం 10: 30 గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు దరఖాస్తు దారులు తమ తం ఒరిజినల్ సర్టిఫికెట్ లతో సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తు దారులు హాజరు కావాలని ఎంపిడిఓ అబ్దుల్ వాజీద్ అన్నారు

## సిరిసిల్ల వార్త



# సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

*సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త*



ప్రజావాణిలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 209 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు. గత ప్రజావాణిలోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే సత్కారం పరిష్కరించాలన్నారు. ఈ ప్రజావాణిలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుడి నిర్మాణానికి ఆర్థిక సాయం

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

మండలంలోని సోమారంపేట గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం గుడి నిర్మాణానికి పెద్దలింగాపూర్ మాజీ సర్పంచ్ గొడిశెల జితెందర్ గౌడ్ సోమవారం ఆర్థిక సాయం అందించారు. సోమారం పేట గౌడ సంఘం సభ్యుల అభ్యర్థన మేరకు తన వంతు సహాయంగా 5 వేల 116 రూపాయల నగదును సంఘ సభ్యులకు అందజేశారు. గౌడ సంఘం సభ్యులు మాజీ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. తన వంతుగా చిన్న ఆర్థిక సాయం అందించినట్లు మాజీ సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు దుద్దెడ యాద గౌడ్, ఉపాధ్యక్షులు బోలగం కనకయ్య గౌడ్,కమిటీ సభ్యులు లింగవు శ్రీనివాస్ గౌడ్, గైని నర్సాగౌడ్,దుద్దెడ రాజు గౌడ్,బోలగం నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గుడి నిర్మాణానికి ఆర్థిక సాయంఇల్లంతకుంట, ప్రభాతవార్త మండలంలోని సోమారంపేట గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం గుడి నిర్మాణానికి పెద్దలింగాపూర్ మాజీ సర్పంచ్ గొడిశెల జితెందర్ గౌడ్ సోమవారం ఆర్థిక సాయం అందించారు. సోమారం పేట గౌడ సంఘం సభ్యుల అభ్యర్థన మేరకు తన వంతు సహాయంగా 5 వేల 116 రూపాయల నగదును సంఘ సభ్యులకు అందజేశారు. గౌడ సంఘం సభ్యులు మాజీ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. తన వంతుగా చిన్న ఆర్థిక సాయం అందించినట్లు మాజీ సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు దుద్దెడ యాద గౌడ్, ఉపాధ్యక్షులు బోలగం కనకయ్య గౌడ్,కమిటీ సభ్యులు లింగవు శ్రీనివాస్ గౌడ్, గైని నర్సాగౌడ్,దుద్దెడ రాజు గౌడ్,బోలగం నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తేనె టీగల దాడిలో గాయపడ్డ బాధితులను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

*తంగళ్ళపల్లి,ప్రభాత వార్త*

..ఆదివారం రోజున వరంగల్,ఎల్కతుర్తి లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గోపాలరావు పల్లె గ్రామం నుండి వెళ్లిన కదారి తిరుపతిరెడ్డి,ఎడ్ల విశాక్ లను తేనెటీగలు కుట్టగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,రాష్ట్ర కార్యదర్శి గూడూరు ప్రవీణ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి బాగోగులను తెలుసుకున్నారు.అధైర్యపడవద్దు ధైర్యంగా ఉండాలని గాయపడ్డ బాధితులకు భరోసా కల్పించారు.వీరు వెంట జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సిద్దం వేణు,మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న,జిల్లా సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మాట్ల మధు,జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్,మండల రెడ్డి సంఘం అధ్యక్షులు ఎసిరెడ్డి రామ్ రెడ్డి,అగ్గి రాములు,కుంబాల మల్లారెడ్డి,కూతురు బాల్ రెడ్డి, నూనె కిషన్,ఎడ్ల రవి,దుర్గాప్రసాద్,మధు,గొట్ల ఐలయ్య,గుండు ప్రేమ్ కుమార్,ఇమ్మనేని అమర్ రావు,సయ్యద్ అఫ్రోజ్ తదితరులు ఉన్నారు..



## విద్య,వైద్య రంగాలను బిఆర్ఎస్ సర్వనాశనం చేసింది..

### కేసీఆర్ పాలనలో అన్నివ్యవస్థలు నిర్వీర్యం...

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...

మానకొండూర్,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో విద్య వైద్య రంగాలను పూర్తిగా సర్వ నాశనం చేసిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. సోమవారం మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో అన్ని రంగాల వ్యవస్థలు నిర్వీర్య మయ్యా యాని అన్నారు. ప్రభుత్వ సంస్థలు,వ్యవస్థలను బలోపేతం చేయడానికి ఏ మాత్రం పాటుపడకుండా గత పాలకులు పూర్తిగా పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఆర్టీసీ ని ప్రైవేటుపరం చేసి దాని ఆస్తులు కాజేసేందుకు గులాబీ నేతలు ప్రయత్నం చేశారని ఆరోపించారు. క్లిష్టతరమైన పరిస్థితుల్లో కూడా ఇచ్చిన హామీ మేరకు మహిళకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని, అయినప్పటికీ నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. విద్య,వైద్య రంగాలను గత కేసీఆర్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని విమర్శించారు. అనేక పాఠశాలలను మూసివేసిందని, ఉన్న పాఠశాలలు,కళాశాలల్లో కనీస మౌలిక సదుపాయాల బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించలేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తోందని, అందులో భాగంగానే వసతులు కల్పించడమే కాకుండా ఖాళీగా ఉన్న బోధన,బోధనేతల సిబ్బందిని నియమించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల వల్ల పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెరుగుతున్నాయని, ఇటీవల వెలువరించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో దేవంపల్లి గురుకుల విద్యార్థి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించడం ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పేదోళ్ల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పేదలను ఉద్దరించకపోగా, బడా భూస్వాములు, పెత్తందార్ల కోసమే పని చేసిందని విమర్శించారు. ప్రజాధనాన్ని కొల్లగొట్టి రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిందని, గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చేందుకు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలన మాదిరిగా ఇన్ కం ట్యాక్స్ చెల్లించే వారికి, బడా భూస్వాములకు కాకుండా చిన్న,సన్నకారు రైతులకు,కౌలు రైతులకు మాత్రమే రైతు బంధు ఇస్తున్నామని ఆయన గుర్తు చేశారు.ఔను నిజమే... కేసీఆర్ కు బాధేస్తోందిపదేళ్లలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం చూసి తట్టుకోలేక బాధతో కేసీఆర్ తల్లడిల్లుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వ్యంగ్యంగా విమర్శించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ వేదికగా కేసీఆర్ కాంగ్రెస్ ప్రజా పాలనపై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రఖండించారు. గత బీఆర్ఎస్ పాలనను, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా పాలనను ప్రజల బేరీజు వేసుకుంటున్నారని, కేసీఆర్ మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి , మండల తహసీల్దార్ రాజేశ్వరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మద్ది ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుమల్ రెడ్డి, కొండ్ర సురేష్, బుర్ర శ్రీధర్ గౌడ్, కనకం అశోక్, సాయిరి దేవయ్య, తిరుపతిరెడ్డి, ఎగ్గోళం శ్రీనివాస్ గౌడ్, గొల్లెన కొమురయ్య, మల్లికార్జున్, కె.సతీష్ పాల్గొన్నారు.



## పోచంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే...

మానకొండూరు, ప్రభాతవార్త :

ఇటీవల వెల్లడించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన మానకొండూర్ మండలం పోచంపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థినులు పిల్లి అంజలి, బొకారపు రక్షి తలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం ఎల్.ఎం.డీ కాలనీలో క్యాంపు ఎమ్మెల్యే కార్యాలయంలో పోచంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినిలు అంజలి, రక్షి తలు ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడంపై ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్ హర్షం వ్యక్తం చేస్తూ సదరు బాలికలను అభినందించారు. ఇంటర్ ఫలితాలలో అంజలి 500 మార్కులకుగాను 492, రక్షి త 440 మార్కులకు గాను 434 మార్కులు సాధించడం గొప్ప విషయం అన్నారు. కష్టపడి చదివి మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలని, తద్వారా భవిష్యత్ లో ఉన్నతంగా ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, గన్నేరువరం, ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు కొండ్ర సురేష్, శ్రీనివాస్ గౌడ్, కొమ్మెర రవీందర్ రెడ్డి, మాచర్ల అంజయ్య, కొత్త తిరుపతిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు,ఇంచార్జీలు బి.శ్రీనివాస్, తిరుపతిగౌడ్, శ్రీరాం శ్రీనివాస్, డాక్టర్ సుమన్ పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

### అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

రాజీవ్ యువ వికాసం పథకం కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కోసం జిల్లాలో 57,763 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. ప్రత్యేక అధికారులు దరఖాస్తుల విచారణను వేగవంతం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, ఈ.డబ్ల్యు.ఎస్ కోటాలో నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు ఇదివరకే పంపించామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునే దిశగా అధికారులు లబ్దిదారులను ఎంపిక చేయాలని అన్నారు. బ్యాంకుల నుండి ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి పవన్ కుమార్, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థికి ఘనంగా సన్మానం..

మానకొండూర్, ప్రభాతవార్త:

ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలోని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లి అంజలి రాష్ట్ర స్థాయిలో తన ప్రతిభను చాటుకుంది.పోచంపల్లిలోని ప్రభుత్వ మోడల్ కాలేజీలో చదువుతున్న అంజలి దినిది లో 500 మార్కులకు గాను 492 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించి ముంజంపల్లి గ్రామానికి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తేవడం మన గ్రామానికి ఎంతో గర్వకారణం. ఈ శుభ సందర్భంగా సోమవారం మా బాల్య మిత్రుల బృందంతో పాటు ముంజంపల్లి గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో అంజలిని ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కొంత ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ప్రతి విద్యార్థి అంజలిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

### డాక్టర్ అరవింద రెడ్డి..

మానకొండూర్, ప్రభాతవార్త :

పశువుల ఉచిత వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు పశువైద్యాధికారి డాక్టర్ అరవింద రెడ్డి అన్నారు.



సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని 510 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో డా .సుష్మిత. సిబ్బంది రవుల్లా,విజయలక్ష్మి ,మమత,సంధ్యా రాణి,కిరణ్ ,కనకయ్య ,పోచయ్య,రాజయ్య ,కొమురమ్మ ,మల్లయ్య ,వెంకటయ్య ,మరియ,కుమార్ ,అరుణ్ సాగర్ పాల్గొన్నారు.

## ఇన్నోవా వాహనం ఢీకొని ఒకరి మృతి

### మరొకరికి తీవ్ర గాయాలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలోని కోతి రాంపూర్ చౌరస్తా వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసుల కథనం మేరకుకోతిరాంపూర్ టర్నింగ్ వద్ద ఇన్నోవా వాహనం TS-02-FL-3537 డ్రైవర్ గడమల్ల రాజ్, 25 అతివేగముగా అజాగ్రతగా, నడిపి ద్విచక్ర వాహనాన్ని ఈ ఘటనలో బైక్ ను నడుపుతున్న తిప్పర్తి హరి కృష్ణ, 38 , వెనుక కూర్చున్న తిప్పర్తి పరిపూర్ణ చారి , 36 , కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించగా గాయపడిన ఆ ఇద్దరిని అంబులెన్సు లో ఆసుపత్రి కి తరలించారు. చికిత్స పొందుతూ తిప్పర్తి హరి కృష్ణ, చనిపోగా, మెరుగైన చికిత్స కై తిప్పర్తి హరి కృష్ణ ను భద్ర కాళీ ఆసుపత్రి లో చేర్పించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళులు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన వారికి సోమవారం రాత్రి హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య పౌరులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, భారతదేశం మొదటి నుంచి శాంతి మార్గంలో వెళ్తున్నదని, దానిని తక్కువ అంచనా వేయడం పాకిస్తాన్ కు చేటు అని అన్నారు. ఉగ్రవాదులను కఠినంగా అణిచివేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, ఆర్యవైశ్య సంఘం నాయకులు గందె శ్రీనివాస్, గర్రెపల్లి శ్రీనివాస్, పాల కృష్ణమూర్తి, హరికిషన్, క్యాస చక్రధర్, పుల్లూరు శ్రీకాంత్, శివనాథుని వేణు, నాగరాజు,



సురేష్, శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మాడిశెట్టి ప్రసాద్, శిల రాజేంద్రప్రసాద్, గంగిశెట్టి ప్రభాకర్, శశిధర్, అక్కినపల్లి అనిల్, నారాయణ, కొలిపాక అనిల్, అకినపల్లి శ్రావణ్ పాల్గొన్నారు. .



# బస్టాండ్‌లో పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రారంభం

## నేరాల నియంత్రణకు చర్యలు

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, కరీంనగర్ బస్టాండ్‌లో చోటుచేసుకునే దొంగతనాలు , ఇతర నేరాలను అరికట్టేందుకు కమిషనరేట్ పోలీసులు ఒక పోలీస్ అవుట్‌పోస్ట్‌ను ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ అవుట్‌పోస్ట్‌ను సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందులను తొలగించడానికి, దొంగతనాల నియంత్రణకు ఈ అవుట్‌పోస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికే బస్టాండ్ ఆవరణలో ఉన్న 45 సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో అవసరమైన ప్రాంతాల్లో మరో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కోరినట్లు వెల్లడించారు. ఈ పోలీస్ అవుట్‌పోస్ట్‌లో 24 గంటల పాటు పోలీసు అధికారులు , సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే ఈ అవుట్‌పోస్ట్‌ను సంప్రదించవచ్చని ఆయన సూచించారు. అంతేకాకుండా, జేబు దొంగల చిత్రాలను ప్రజలకు కనిపించేలా ప్రత్యేక బోర్డులపై ప్రదర్శిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల బ్యాగులు దొంగతనం చేస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారని కమిషనర్ గుర్తు చేశారు. అతని వద్ద నుంచి 150 గ్రాముల బంగారం మరియు 10 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికులు తమ లగేజీ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సై రాజన్న, ఆర్టీసీ అధికారులు ఎస్ భూపతి రెడ్డి (డిప్యూటీ రీజనల్ మేనేజర్, ఆపరేషన్స్, కరీంనగర్ రీజియన్), డిపో మేనేజర్‌లు విజయ మాధురి, శ్రీనివాస్, బస్టాండ్ ఏటీఎం జి సురేష్, కార్గో మేనేజర్ రామారావు , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వైద్యపరంగా పేదలను ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

వైద్యపరంగా పేదలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఎల్.ఎం.డీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని సీఎం సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదప్రజల సహాయార్థం సీఎం సహృదయంతో బాధితుల కోసం సహాయ నిధులు విడుదల చేయటం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలానికి 13వ విడుతలో 48 మందికి రూ. 12 లక్షల 42 వేలు మంజూరైనట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు, సుధగోని లక్ష్మినారాయణగౌడ్, తిమ్మాపూర్ మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షులు మోరపల్లి రమ ణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మ నపల్లి శ్రీనివాస్ రావు, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, బూదారపు శ్రీనివాస్, ఎస్.కొండల రావు, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, దావు సంపత్ రెడ్డి, దొంత శ్రీనివాస్, చెన్నబోయిన రవి, కంది లక్ష్మినారాయణ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, కాసర్ల సంపతి వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాధిత మహిళలకు సత్వరమే సఖి సేవలు

*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:*

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన బాధిత మహిళలకు సత్వరమే సేవలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తెలిపారు. సోమవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం, శక్తి సదన్, సఖి కోఆర్డినేటర్లతో సప్తగిరి కాలనీలోని సఖి కేంద్రంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ బాధిత మహిళలు సఖి కేంద్రాన్ని ఆశ్రయించినప్పుడు వారికి ఉచిత న్యాయ, వైద్య, ఆశ్రయ, పోలీసు సేవలను సత్వరమే అందించాలన్నారు. అంగన్వాడి, వైద్య సిబ్బంది సహకారం తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పది మంది కంటే ఎక్కువగా మహిళలుగా ప్రైవేటు, ప్రభుత్వ పని ప్రదేశాల్లో ఐసిసి కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలకు స్వీయ అభివృద్ధి పథకాలు, ఉచిత శిక్షణలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సఖి అడ్మిన్ లక్ష్మి, డి.హెచ్.ఈ.డబ్ల్యూ కోఆర్డినేటర్ శ్రీలత పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకముంది

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో సోమవారం మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్ ల తో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ... ఒక ప్రాంతీయ పార్టీ ఇలాగ ప్రతిపక్షంలో ఉండి కూడా ఇంత పెద్ద ఎత్తున రజితోత్సవ వేడుకలను దేశ చరిత్రలోనే గొప్పగా లక్షలాది మందితో సభను నిర్వహించడం తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ కే దక్కిందన్నారు. రజితోత్సవ సభను చూసి ప్రభుత్వం ఉలిక్కిపాటుకు గురైందన్నారు. ప్రైవేటు పాఠశాలల యజమాన్యానికి ఆర్టిఏ ద్వారా మెసేజ్ లుపంపి సభకు బస్సులు పంపకుండా ప్రభుత్వం అడ్డుకుందన్నారు. అయినా కూడా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వానికి భయపడకుండా బస్సులు పంపారని, వారికి బిఆర్ఎస్ పార్టీపైన ఉన్న అభిమానమే అందుకు నిదర్శనం అన్నారు. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ అని మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రులు ఒక్కరు కూడా తెలంగాణ ఉద్యమ సమయంలో పాల్గొనలేదని తెలిపారు. ఉద్యమ సమయంలో వారు ఇతర పార్టీలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ దయాదాక్షిణ్యాల మీద రాలేదని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలు పోరాడి, తెలంగాణ సాధించుకున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపైన ప్రభుత్వం దృష్టి పెట్టాలని టిఆర్ఎస్ పార్టీ పైన కాదని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మంత్రులు గ్రామాల్లోసభలు పెట్టే దమ్ముందా అని సవాల్ విసిరారు. చాతనైతే ఇదే ఎల్కతుర్తిలో మా సభకు వచ్చిన జనంలో సగం మందితో సభ పెట్టే ధైర్యం ఉందా అని సవాల్ విసిరారు. ప్రజలు ప్రభుత్వం పై నమ్మకం కోల్పోయారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ సభ కేవలం నాంది మాత్రమేనని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఉవ్వెత్తున ఎగిసిపడి, పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి రజతోత్సవ వేడుకలకు భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, మాజీ కార్పొరేటర్లు, గందె మహేష్, బోనాల శ్రీకాంత్, బండారి వేణు, నాంపల్లి శ్రీనివాస్, మర్రి సతీష్, నాయకులు గంగాధర చందు, నవాజ్ హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలి..

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...

*మానకొండూరు, ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. సోమవారం మానకొండూరు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియను, అర్జీదారు దరఖాస్తును, ఫీల్డ్ సిబ్బంది వెరిఫికేషన్ ఫారాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.



లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పొరపాట్లు ఉండడానికి వీలులేదని, వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసి ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించాలన్నారు. కమిటీ ఆమోదించిన లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి ముందుగా ఎంపీడీవో, ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి సంయుక్తంగా మరోసారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని తెలిపారు. అనర్హులు ఉంటే జాబితా నుండి తొలగించాలన్నారు. ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేశ్వరి, ఎం.పి.డిఓ వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రేవంత్ రెడ్డి ఉన్నారు.

# .. కమిషనరేట్‌లో పాత వస్తువుల వేలం

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని వివిధ విభాగాలకు చెందిన ఉపయోగించబడిన పాత వస్తువుల వేలం సోమవారం కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో విజయవంతంగా నిర్వహించారు. ఈ వేలం ద్వారా మొత్తం .. 4,41,100 రూపాయల ఆదాయం సమకూరిందని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. వేలంలో వివిధ రకాలకు చెందిన మొత్తం 7 లాట్లను ఉంచగా, పాత ఫర్నిచర్ , ఇతర పనికిరాని వస్తువులను కొనుగోలు చేయడానికి పలువురు ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం జమ చేస్తామని వెల్లడించారు. ఈ వేలం విజయవంతం కావడానికి సహకరించిన సిబ్బందిని ఆయన అభినందించారు.



## అదే హోరు.. అదే జోరు..

### రాష్ట్రంలో అగ్రగామిగా జమ్మికుంట మున్సిపాలిటీ..

### 2025-26 గాను 28రోజుల్లో కోటి 48 లక్షల ఆస్తిపన్ను వసూళ్లు..

### హుజూరాబాద్ మూడో స్థానం..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ప్రభుత్వ అధికారులు తన వృత్తిని, సామాజిక బాధ్యతగా గుర్తించి, పట్టుదలతో పనిచేస్తే.. చెట్టెక్కిన వారికి పట్టుకొమ్మ అనేది దొరుకుతుంది. అక్షరాలు ఇక్కడ అదే జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 151మున్సిపాలిటీలు ఉండగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను గడిచిన 28రోజుల్లో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహ్మద్ అయాజ్ తన సిబ్బందిని చైతన్యవంతులను చేసి, రాష్ట్ర ప్రభుత్వం ఇంటి యజమానులకు ఆస్తిపన్ను చెల్లింపులో 5శాతం రిబేట్ ఇస్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, మున్సిపాలిటీ సిబ్బందిని 28రోజుల్లో 30వార్డులను సుడిగాలిలా చుట్టేయడంతో వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో సంవత్సరానికి మూడు కోట్ల 45లక్షల రూపాయల ఆస్తి పన్ను వసూళ్ల కావల్సి ఉండగా, ఏప్రిల్ నెల 28రోజుల్లోనే ఒక కోటి 48లక్షల రూపాయలు ఆస్తిపన్ను వసూలు చేసి, రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకంటే ప్రథమ స్థానంలో నిలిచింది. 42.90శాతం ఆస్తిపన్ను వసూలు అయినట్లు మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ ప్రభాతవార్త అడుగగా పలు విషయాలు వెల్లడించారు. గత సంవత్సరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్రంలోనే మార్చి 19వ తేది ఉదయం 11.30ని॥ల సమయం వరకు మూడు కోట్ల 45 లక్షల రూపాయలు ఆస్తిపన్ను వసూలు చేసి మొదటి స్థానంలో నిలవడంతో జమ్మికుంట మున్సిపాలిటీకి రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం నుండి కమీషనర్ మహ్మద్ అయాజ్‌కు అవార్డుతో పాటు మున్సిపాలిటీకి గౌరవం దక్కింది. ఇది ఇలా ఉండగా, హుజూరాబాద్ నియోజకవర్గంలో హుజూరాబాద్, జమ్మికుంట రెండు మున్సిపాలిటీలు



ఉండగా, హుజూరాబాద్ మున్సిపాలిటీలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఏప్రిల్ 28వరకు రెండు కోట్ల 97లక్షల రూపాయల ఆస్తిపన్నులకు గాను, 1కోటి 18లక్షల రూపాయలు ఆస్తిపన్ను వసూలు చేసి, రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది. 39.73 శాతంలో నిలిచిన హుజూరాబాద్ మున్సిపాలిటీ కమీషనర్ కెంసారపు సమ్మయ్య తన మున్సిపల్ సిబ్బంది కృషితో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాడు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో హుజూరాబాద్ మున్సిపాలిటీ మార్చి 19వ తారిఖు సాయంత్రానికల్లా 2కోట్ల 97లక్షల రూపాయలు నూటికి నూరు శాతం వసూలు చేసి రాష్ట్రంలో రెండోవ స్థానంలో నిలిచింది. జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలలో అధికారులు నాటి నుండి అదే హోరు.. అదే జోరుతో ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలోని మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కమీషనర్లు మహ్మద్ అయాజ్, కెంసారపు సమ్మయ్యలను హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్‌లు తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, గందె రాధిక శ్రీనివాస్‌లు మున్సిపల్ కమీషనర్ల పనితీరు, వారి సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఆస్తిపన్ను వసూళ్లలో మొదటి వరుసలో ఉన్నట్లుగానే రెండు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడంలో, అభివృద్ధి పనులు జరగడంలో అంతకుమించి ప్రజల మన్ననలను పొందాలని నేతలు కోరారు. జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం పట్ల మున్సిపాలిటీలలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హుజూరాబాద్ వార్త



## మాజీ ఎంపిటిసి లక్ష్మణ్‌కు మాతృవియోగం.. పలువురి సంతాపం..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి



తోట లక్ష్మణ్ తల్లి తోట ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా సోమవారం జమ్మికుంట మండల తాజా మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం, బిజెపి నాయకులు, మాజీ ఎంపిటిసి సంపత్‌లు లక్ష్మణ్ ఇంటికి వెళ్లి ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. గతంలో లక్ష్మణ్, ఆయన భార్య కవిత గ్రామం నుండి పలుమార్లు గ్రామ ఎంపిటిసిగా గెలుపొంది, ప్రజల మన్ననలను పొందినవారు. ఐలమ్మ మృతి లక్ష్మణ్ కుటుంబానికి తీరని లోటని శ్రీరాం శ్యాం ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, హరీష్, మధుకర్, పవన్, రంజీత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్,

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక, చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ చందు లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. ఇన్ వార్డులో చికిత్స తీసుకుంటున్న పేషంట్లతో మాట్లాడి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఫార్మసీ స్టోర్ లోని వేసవి కాలానికి సంబంధించి మందుల నిల్వలను, కుక్క కాటు మందులను పరిశీలించారు. లేబరేటరీ, ఎన్సీడీ క్లినిక్ లను సందర్శించి రక్తపోటు, డయాబెటిస్ రోగులకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ప్రతి నెల వారికి మందుల పంపిణీ రికార్డు పరిశీలించారు. అలాగే అక్కడికి వచ్చిన రోగులను వారికి అందుతున్న సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని లేబర్ రూమ్ లను సందర్శించారు. కాగా నార్మల్ డెలివరీలు అయ్యేటట్లు ప్రోత్సహించాలని వైద్యులకు సూచించారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ వరుణ, డాక్టర్ సుచిత్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

గత ప్రభుత్వ హయాంలో పెట్టిన కేసు కోసం సోమవారం హుజూరాబాద్ కోర్టులో కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ... అప్పటి కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బల్మూర్ వెంకట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరసనలు తెలిపామని, ఫలితంగా అప్పటి ప్రభుత్వం డాక్టర్ బల్మూర్ వెంకట్ తో పాటు 15 మందిపై కేసులు పెట్టిందని అన్నారు. అయినప్పటికి భయపడకుండా ప్రదర్శనలు జరిపామని అన్నారు. కోర్టుకు హాజరైన వారిలో ఏఎంసి వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, కసుబోజుల వెంకన్న, ఎండి. సలీం, సొల్లు బాబు, అఫ్సర్, యేముల పుష్పలత, ఆలేటి సుశీల, కొడెం రజిత, జూపాక మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సభ సక్సెస్ పట్ల ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కృతజ్ఞతలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం ఎల్కతుర్తి లో జరిగిన సభకు హుజూరాబాద్ నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లి సక్సెస్ చేయడంతో హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గం నుండి 50 వేల మందిని సభకు తరలించాలన్న లక్ష్యంతో కష్టపడగా భారీ సంఖ్యలో ప్రజలు హాజరు కావడం మాజీ సీఎం కేసీఆర్ ను చూడడానికి ప్రజల ఆసక్తిగా ముందుకు రావడం



పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాబోయే కాలం లో ఏ ఎన్నికలు జరిగినా గులాబీ పార్టీ నాయకులదే విజయం సాధిస్తారని స్పష్టమైందని అన్నారు. నియోజకవర్గంలోని నాయకులు ఇప్పటి నుండే రాబోయే పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుండాలని ఆయన అన్నారు.

## సీడ్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

రైతులను నిలువు దోపిడి చేస్తున్న సీడ్ కంపెనీ యజమాన్యాలపై వ్యవసాయ శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ లో వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఇవ్వకుండా రైతులను దోపిడి చేస్తున్న సీడ్ కంపెనీ యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల వడ్లకు 2320 రూపాయల మద్దతు ధర ప్రకటించడంతో పాటు ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తుండగా, ఇందుకు విరుద్ధంగా సీడ్ కంపెనీలు కేవలం 2750 రూపాయలు వస్తున్నాయని వారు తెలిపారు. సీడ్ వరి పండించిన రైతులకు అదనంగా ఖర్చులు ఏరడంతో పాటు 12 శాతం మ్యాచర్ రావడానికి మిగతా వడ్ల కంటే రెండు రోజులు ఎక్కువ ఎండబోయాల్సి వస్తుంది. దీని వల్ల రైతులకు అదనపు భారం పడుతున్నప్పటికి సీడ్ కంపెనీ యజమానులు ఒక్కో క్వింటాపై 100 రూపాయలు తక్కువ చేసి ఇస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సీడ్ కంపెనీలకు చెందిన వడ్లు కాకుండా మిగతా 17 శాతం తేమ ఉన్న మద్దతు ధర ఇస్తున్నప్పటికి సీడ్ కంపెనీలు మాత్రం మద్దతు ధర ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. సీడ్ వడ్లను పండించిన రైతులకు 3100 మద్దతు ధర కల్పించడంతో పాటు 20 రోజుల్లోనే ఆ డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ముప్పు సమ్మిరెడ్డి, రావుల భాస్కర్ రెడ్డి, గూడూరు మల్లారెడ్డి, పోరెడ్డి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థి వినయ్ ని సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

కమలాపూర్, ప్రభాత వార్త:

ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కమలాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే బాయ్స్ కళాశాల విద్యార్థి డి. వినయ్ రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థికి హైదరాబాద్ లో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విద్యార్థి వినయ్ ని ఘనంగా సన్మానించాడు. అతనికి రూ. 10,000 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.



# కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

## సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలోని సిఐటియు కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అనంతరం ఆర్జీ 2 పర్సనల్ ఆఫీసర్ అనిల్ కుమార్‌కు జెఎసి నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు ఉల్లి మొగిలి, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు కె.విశ్వనాథ్, టిసికెఎస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఎఐఎఫ్‌టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రత్నకుమార్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకుంటుందని, కోల్ ఇండియా ఒప్పందాలను సైతం అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను వెట్టిచాకిరికి గురి చేస్తుందని, గత సమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం లేబర్ కమిషనర్ సమక్షంలో చేసుకున్న అగ్రిమెంటు సైతం అమలు చేయడం లేదని అన్నారు. ఈ స్థితిలో సింగరేణి వ్యాప్తంగా మళ్లీ పోరాటం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించిందని, ఇందులో భాగంగా ఈ నెల 30వ తేదీన కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష, మహా ధర్నా చేపట్టాలని నిర్ణయించిందని తెలిపారు. మే డే రోజున వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈనెల 30న జరిగే నిరసన దీక్ష మహా ధర్నాలో సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ముష్కి రామస్వామి, దాముక లచ్చన్న, రవి, నాని పాల్గొన్నారు.

# మే 1 నుంచి సమ్మర్ క్యాంప్ నిర్వహణ

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



మే 1 నుంచి జూన్ 10 వరకు పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవులలో జిల్లాలోని అన్ని గ్రామాలలో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థుల కోసం 400 మంది వాలంటీర్లతో 305 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని, పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, వాలంటీర్లు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా గైడెన్స్ ఇస్తారని, సమ్మర్ క్యాంపులో అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను బోధించడం, క్రీడలు, నీతి కథలు చెప్పడం, చదువు ప్రాముఖ్యత వివరించడం, విలువలు, మోరల్స్ బోధిస్తామని కలెక్టర్ తెలిపారు. సమ్మర్ లో జరిగే సమ్మర్ క్యాంపును 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమ్మర్ క్యాంప్ కు పంపాలని, వాలంటీర్లకు గౌరవ వేతనం కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సమ్మర్ క్యాంప్ ను అందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డికి ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ కలిసి వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ముందుగా శాలువా కప్పి, సన్మానించి, పూలబొకే అందజేశారు. కాంట్రాక్టు కార్మికులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వమే స్వయంగా వేతనాలు చెల్లించాలని ఈ వినతిలో కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పరిపాలించడానికి, వారి హక్కులను పరిరక్షి ంచే దుకు, పథకం ప్రకారమైన జీతభత్యాలు, సామాజిక భద్రతా ప్రయోజనాల అందించే ఉద్దేశ్యంతో తెలంగాణ అవుట్‌సోర్సింగ్ సేవల సంస్థ స్థాపించాల్సిన అవసరాన్ని సిఎంకు వివరించారు. ఇలాంటి సంస్థ ఇప్పటికే ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటయ్యిందని, ఆ సంస్థ ద్వారా అవుట్ సోర్సింగ్ విధానాలలో పారదర్శకత, సముచిత న్యాయం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ సాధ్యమైందని తెలిపారు. ఈ ప్రతిపాదనపై సిఎం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు జనక్ ప్రసాద్ తెలిపారు.

# మే డేను విజయవంతం చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

కార్మిక హక్కుల దీక్ష దినంగా నిర్వహించనున్న 139వ మే డేను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి పిలుపునిచ్చారు. అంతర్గాం మండలం కుందనపల్లి ఐఓసిఎల్ డిపో వద్ద సిఐటియు నాయకులు మేడే కరపత్రాలను నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8గంటల పని దినం సాధించి పెట్టిన మహత్తర చికాగో పోరాటం 139 సంవత్సరాలు కావస్తున్న నిరంతరం కార్మికులకు పోరాట స్ఫూర్తినిచ్చే రోజని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల రక్షణ కోసం మే 20న అన్ని కార్మిక సంఘాలు తలపెట్టిన జాతీయ సమ్మెలో ఆయిల్ సెక్టార్ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఇద్దరి అందులకు చూపులు ప్రసాదించిన నేత్రదాత కుమార్


ఓదెల ప్రభాతవార్త:



నేత్రదానం చేసి ఇద్దరికీ చూపులు ప్రసాదించిన ఓదెల గ్రామ నివాసి అయినా మేకల కుమార్ అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు మేకల కుమార్ రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా నేత్రదానం పై అవగాహన కలిగివున్న కుటుంబ సభ్యు జాతీయ కార్యదర్శి మేర్గు.భీష్మాచారి. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో ఎల్విపి టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లిపోచక్క భార్య సరోజన కుమారులు రాకేష్ ..పవన్ సహకరించిన బైర.వినోద్ రామినేని క్రాంతి బంధు మిత్రులకు సదాశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు కొంద్ర వేణు.క్యాతం మల్లేశం జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన సలహాదారులు నూక రమేష్,ప్రచార కార్యదర్శి వాను ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు మేర్గు.సారంగ్న.క్యాతం వెంకటేశ్వర్లు .అల్లం.సతీష్.జీడి నవీన్.అభినందనలు తెలిపారు

# రోగులకు పండ్ల పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పోశం దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా బిజెపి అంతర్గాం మండల శాఖ అధ్యక్షుడు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, బిజెపి నాయకులు బాలసాని సత్యం గౌడ్, ఆలకుంట మల్లేష్, మాద అనిల్ రెడ్డి, తమ్మన్నవేణి మల్లేష్, మాద ప్రభాకర్ రెడ్డి, గోలి పురుషోత్తం, బాదావత్ అనిల్ నాయక్, శాఖపురం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

# ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి గ్రామ,పరిసర ప్రాంత విద్యార్థులకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వేసవికాలం ఉచిత శిక్షణ శిబిర తరగతులు సోమవారం రోజున ప్రారంభం అయ్యాయి.ఇట్టి శిబిరంలో వేదిక్ మ్యాథమెటిక్స్ స్పోకెన్ ఇంగ్లీష్ మెరిటేషన్ యోగ మెమరీ ట్రైనింగ్ మైండ్ గేమ్స్ పజిల్స్ మొదలగు వాటిలో రామకృష్ణ వివేక సేవాసమితి కరీంనగర్,మెమోరీ చేంజ్ అకాడమీ కరీంనగర్ వారిచే శిక్షణను ఇవ్వడం జరుగుతుందని ఇట్టి శిబిరం ప్రతిరోజు మధ్యాహ్నము మూడు గంటల నుండి 6 గంటల వరకు 30 రోజులపాటు కొనసాగుతుందని ఈ సందర్భంగా న్యూ లియోస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాహిర్ పాషా తెలిపారు.ఈ కార్యక్రమం లో రామకృష్ణ వివేకా సేవా సమితి ఆచార్యులు విజయ్, ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి,నాగరాజు,ప్రసాద్, రాజిరెడ్డి,విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఖని కళాకారుడు మేజిక్ రాజాకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్‌లో నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాల్‌లో పల్నాడు జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పల్నాడు మేజిక్ ఫెస్టివల్ 2025లో గోదావరిఖని కళాకారుడు మేజిక్ రాజాను ఘనంగా సన్మానించారు. మేజిక్ రాజా వ్యాఖ్యాతగా వ్యవహరించి తన సమయస్ఫూర్తి, ఛలోక్తులతో కార్యక్రమాన్ని ఆద్యంతం రక్తి కట్టించి సభికుల అభినందనలను అందుకున్న సందర్భంగా ఆయను ఘనంగా సన్మానించారు.

# జాతీయ యూత్ ఐకాన్ అవార్డు అందుకున్న యువ వ్యాపారి చంద్రకాంత్

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనికి చెందిన యువ వ్యాపారి, సాగరిక ఫర్నిచర్ మాల్ సీఈఓ చందా చంద్ర కాంత్‌కి జాతీయ యూత్ ఐకాన్ అవార్డు అందు కున్నారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల జాతీయ స్థాయి ఉగాది పురస్కారం 2025 కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం గోదావరిఖని మార్కండేయకాలనీలోని హోటల్ ఆదిత్యలో నిర్వహించారు. చిన్న వయసులో వ్యాపార రంగంలో అలుపెరుగకుండా శ్రమిస్తూ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నందుకు గాను ముఖ్య అతిథులు గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్ర సేనా రెడ్డి, సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు పెద్దంపేట శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లయన్ డాక్టర్ సిహెచ్.కిషన్ రావు, సంస్థ జిల్లా అధ్యక్షులు తూము నర్సయ్య చేతుల మీదుగా సాగరిక ఫర్నిచర్ మాల్ సీఈఓ చందా చంద్రకాంత్‌కి యూత్ ఐకాన్ అవార్డు అందజేశారు. యూత్ ఐకాన్ జాతీయ అవార్డు అందుకున్న చంద్రకాంత్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

# మట్టితో కమ్ముకున్న మానేరు కింద... మాఫియా రగడ



**బోయినిపల్లి, ప్రభాతవార్త:**
బోయినిపల్లి మండలం, కొదురుపాక మిడ్ మానేరు ఎప్పుడో నీటితో కళకళలాడిన మధ్య మానేరు జలాశయం... ఇప్పుడు ఓ విచిత్ర మోనంతో ఉంది. ఎక్కడెక్కడైనా మట్టి గుట్టలు, ఖాళీ పడవలు, పాడైపోయిన చరఖాలు కనిపిస్తాయి. అడుగంటిన జలాశయం ప్రాంతం చుట్టూ ట్రాక్టర్ల మోతలు, ఎక్కడికక్కడ మట్టి తవ్వక పనులు కొత్త ప్రాణం పోసుకున్నట్లు అనిపిస్తోంది. ఈ శూన్యంలో పెరుగుతోంది మట్టి మాఫియా ఆగడాలు. స్థానికుల కథనం ప్రకారం, కొందరు గుర్తు తెలియని దుండగులు సంబంధిత శాఖ అధికారులతో కుమ్మక్కై ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలింపులో మునిగిపోయారు. ప్రభుత్వ ఆదాయానికి భారీ గండిపెడుతూ, ప్రకృతి సంపదను విచ్చిన్నం చేస్తున్నారు. ప్రకృతి సంపదను కాపాడవల్సిన అధికారులే మట్టి మాఫియాతో చేతులు కలిపి ప్రకృతి సంపదను కొల్లగొట్టడం వెనుక అంతర్యం ఏమిటని పలువురు మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారుల నిరక్ష్యం వల్లే ఈ అక్రమాలు జెరగు తున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ప్రజలు నిలదీస్తున్నారు "ఈ స్థాయిలో మట్టి తరలింపుకు సంబంధిత శాఖల సమాచారం లేకుండా జరుగుతుందా? లేక అధికారులే దీనికి సహ కరించారా?" అలానే సంబంధిత శాఖల అధికారుల మోనంపై కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. ప్రకృతి సంపదను కాపాడాలని, మరింత ఆలస్యం జరగకముందే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ప్రస్తుతం బోయినిపల్లి మండల వ్యాప్తంగా ఈ ఘటన పెద్ద చర్చనీయాంశమైంది.

# చొప్పదండి వార్త



## కరాటే లో ఛాంపియన్ షిప్ సాధించిన విద్యార్థికి ప్రశంసలు

**మల్యాల, ప్రభాతవార్త**




మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కంచర్ల లక్ష్మణ చారి కుమారుడైన కంచర్ల వివేక్ కారుణ్య 7 వ తరగతి విద్యార్థి ఇండో నేపాల్ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ కరాటే లో ఛాంపియన్షిప్ సాధించి బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించాడు, ఈ మేరకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కరాటే పోటీలలో కేవలం మూడు నిమిషాలలో 300 పంచులు కొట్టి తన ప్రతిభ చాటాడు, అందర్నీ అబ్బురపరిచిన విద్యార్థి వివేక్ కారుణ్యకు ఈ సందర్భంగా నిర్వాహకులు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రశంస పత్రాన్ని అందజేశారు, కరాటే లో సత్తా చాటిన విద్యార్థి వివేక్ కారుణ్యను వివేకానంద పాఠశాల యాజమాన్యంతో పాటు పలువురు ప్రశంసించారు,

## చొప్పదండిలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

**చొప్పదండి ప్రభాత వార్త,**




చొప్పదండి పట్టణంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జై బాపు.. జై భీమ్... జై సమ్మిదాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి కార్యదర్శి విశ్వ నాథన్ తో పాటు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెంచర్ల జగపతిరావు హాజ రయ్యారు ఈ ర్యాలీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభ మైంది పట్టణంలోని పురవీధుల గుండా ర్యాలీ కొనసాగింది గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ భారీ జన సమీకరణతో కొనసాగింది అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రతిజ్ఞ చేశారు అనంతరం మహల్గం ఉగ్రదాడిలో చనిపోయిన వారికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మోనం పాటించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ నాయకులు ముద్దంతిరుపతి గౌడ్ పురం రాజేశం గుర్రం రమేష్ గౌడ్ మావురం రాములు తోడేటి డేవిడ్ కట్ట కోల లక్ష్మణ్ కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి మచ్చ రమేష్ మునిగాల రాజేందర్ కునమల్ల రాజశేఖర్ కడారి శంకర్ సంబోధి సునీల్ నల్లల అఖిల్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు

**చొప్పదండి ప్రభాతవార్త**
మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు ఈ మేరకు రుక్మాపూర్ గ్రామానికి చెందిన లంక రమాదేవి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు అర్హులకు కాకుండా అనరులకు కేటాయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు గ్రామ కార్యదర్శి కారోబార్ నిబంధనలు పాటించడం లేదని ఆరోపించారు తగు చర్యలు తీసుకోవాలని కోరారు

# బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం

## సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**మాజీ జడ్పీ చైర్మన్‌వసంత సురేష్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ జడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ నియోజకవర్గ నాయకు లతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ. ఆదివారం జరిగిన రజతోత్సవ సభ ఒక మహా కుంభమేళను తలపించిందని అని అన్నారు.. కెసిఆర్ సభను విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కెసిఆర్ అభిమానులు సబ్బండ వర్గాలు బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు... కెసిఆర్ గ ఒక్క పిలుపుతో సబ్బండ వర్గాలు జగిత్యాల నియోజకవర్గం నుండి మరియు తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేశారు అని అన్నారు. నిన్న జరిగిన సభను చూసి కాంగ్రెస్ నాయకులకు, మంత్రులకు మతి పోయి గాలి మాటలు మాట్లాడుతున్నారని. కేసీఆర్ గారికి తెలిసింది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఒకటైనని అన్నారు. ఎల్.. 10 సంవత్సరాలు తెలంగాణను పాలించి తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన నాయకుడు కేసీఆర్ గారు ఇప్పుడు తెలంగాణ ప్రజలు రాబందుల చేతిలో పెట్టింద్రు అని అన్నారుజగిత్యాల నియోజకవర్గం లో కవితక్క నాయకత్వంలో, జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్సీ ఎల్ రమణ మాజీమంత్రి రాజేశం గౌడ్ మా పట్టణ మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అందరం కలిసి జగిత్యాల నియోజకవర్గం లోని ప్రజలకు ఏ ఆపద ఉన్న ఏ సమస్య ఉన్న వారికి మేమందరం అండగా ఉంటామని తెలియ జేశారు... మరోసారి నిన్నటి రజోత్సవ సభని విజయవంతం చేసిన కార్య కర్తలకు నాయకులకు అభిమానులకు పేరుపేరునా చేతులెత్తి నమస్కరిస్తూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ గారే శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్ జగిత్యాల రూరల్ అర్బన్ రాయికల్ పట్టణ మరియు మండల అధ్యక్షులు ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ అనిల్ మల్లేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు రాయికల్ కోఆర్డినేటర్ శ్రీధర్ పట్టణ ఉపాధ్యక్షులు వొళ్ళెం మల్లేశం నాయకులు శీలం ప్రవీణ్ గంగారెడ్డి రిజ్వాన్ యూత్ నాయకులు ప్రతాప్ ప్రణయ్ మనోజ్ వర్షిత్ బి ఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## గ్రామ కార్యదర్శి కారోబార్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

**చొప్పదండి ప్రభాతవార్త,**
మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామ కార్యదర్శి కారోబార్ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు ఈ మేరకు రుక్మాపూర్ గ్రామానికి చెందిన లంకా రవీందర్ జిల్లా కలెక్టర్కు జిల్లా పంచాయతీ రాజ్ అధికారికి ఫిర్యాదు చేశారు నకిలీ బుక్కులతో సంతకాలు లేకుండా రసీదులు ఇస్తున్నారని ఫిర్యాదులు ఆరోపించారు కోర్టు వివాదాల్లో ఉన్న భూములకు అనుమతులు ఇస్తున్నారని పేర్కొన్నారు అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు

## గోదావరిఖనిలో ఆసుపత్రులపై చర్యలు చేపట్టాలి -న్యూ ఇండియా పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు వేముల అశోక్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
గోదావరిఖనిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులపై చర్యలు చేపట్టాలని న్యూ ఇండియా పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు వేముల అశోక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. ఇటీవల మమత ఆసుపత్రిలో జరిగిన ఉధాంతంపై డిఎంఅండ్ హెచ్ఓ గోదావరిఖనిలో సందర్శించి పర్యవేక్షణ చేస్తూ రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులరేషన్ కానివి నిబంధనకు విరుద్ధంగా ఉన్న ఆసుపత్రులు, ల్యాబ్స్, స్కానింగ్ సెంటర్స్, మీద మెరుపు దాడులు చేస్తూ అక్రమంగా ఏ విధమైన పర్మిషన్స్ లేకుండా నిబంధలను పాటించకుండా నిర్వహిస్తున్న యాజమాన్యాల మీద ఉక్కు పాదం మోపుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా గోదావరిఖనిలో చాలా ఆసుపత్రులకు ఏ విధమైన అనుమతులు, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్నారని, వారిపై కూడా తనిఖీలు చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలి..

**మానకొండూరు, ప్రభాతవార్త:**
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. సోమవారం మానకొండూరు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియను, అర్జీదారు దరఖాస్తును, ఫీల్డ్ సిబ్బంది వెరిఫికేషన్ ఫారాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పొరపాట్లు ఉండడానికి వీలులేదని, వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# శిలాఫలకాలపై మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు పేరు తొలగించాలి

## వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ న్యాత నవీన్

చందుర్తి ఏప్రిల్ 28 ప్రభాతవార్త:
తప్పుడు ద్రవపత్రాలతో ఎమ్మెల్యేగా ఎన్నికైన వేములవాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు పేరున ఏర్పాటు చేసిన శిలాఫలకాలను వెంటనే తొలగించాలని యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్ సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ, రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా, ఎన్నికల కోడ్‌ను ధిక్కరిస్తూ లక్షలాది ప్రజలను మోసం చేసిన రమేష్ బాబు ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ప్రజాధనం పై అప్పనంగా వ్యక్తిగత ప్రచారం వాడుకోవడం దుర్మార్గమని అని అయన పేర్కొన్నారు. తప్పుడు పత్రాల ఆధారంగా పదవి చేపట్టి ఎన్నో సంక్షేమ కార్యక్రమాల పేరుతో తన పేరు గల శిలాఫలకాలు ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యమన్నారు, రమేష్ బాబు పేరు పైన ఉన్న శిలాఫలకాలను వెంటనే తొలగించి, కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చెన్నమనేని రమేష్ బాబును దోషిగా నిర్ధారించి డిసెంబర్ 9 2024 నాడు భారత పౌరసత్వం రద్దుచేసి జర్మనీ పౌరసత్వం ఆయా క్రిమినల్ కేసుల నిందితుడిగా ఉన్న రమేష్ బాబు ప్రస్తుత శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు 25 లక్షల జరిమానాలను పరిహారంగా అందజేస్తూ మిగతా ఐదు లక్షల రూపాయలను హైకోర్టు ఆఫ్ తెలంగాణ లీగల్ సర్వీసెస్ కు అప్పజెప్పాలని తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. వెంటనే ఆయన చేసినటువంటి పరిపాలన



కాలంలో ఉన్నటువంటి శిలాఫలకాలను తొలగించి రాజ్యాంగ విలువలను కాపాడాలని కోరారు..ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కావడం వెంకటేష్, కొనరావుపేట మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్, టౌన్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, గోపి గౌడ్, అక్కి సునీల్, ఇర్ఫాన్ షేక్, దయ్యాల జాన్, దినేష్ గౌడ్, అరుణ్, వినయ్, జాన్ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యాధునిక పద్ధతుల్లో నిత్యాన్నదాన సత్రం నిర్మాణం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.





అత్యాధునిక పద్ధతుల్లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిత్య అన్నదాన సత్రం నిర్మిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం శృంగేరి పర్యటనలో భాగంగా కొల్లూరు మూకాంబిక అమ్మవారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత సంవత్సరం నవంబర్ 20న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి, విస్తరణలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో 35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణం కోసం శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. రోజు రోజుకు పెరుగుతున్న రాజన్న భక్తుల సౌకర్యార్థం తిరుమల శ్రీ వెంగమాంబ అన్నదాన సత్రం తరహాలో వేములవాడలో రాజన్న ఆలయంలో అన్నదాన సత్రం నిర్మాణం చేపట్టడం కోసం ఇప్పటికే టెండర్లు పూర్తయి త్వరలోనే పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో కొల్లూరు మూకాంబిక అమ్మవారి సన్నిధిలో నిత్య అన్నదాన సత్రాన్ని, వంట శాల, డైనింగ్ హాల్, క్యూలైన్లను పరిశీలించారు. వారి వెంట ఈవో వినోద్ రెడ్డి, ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, అర్చకులు శరత్, సురేష్ శర్మ, ఏఈ రామకిషన్ రావు తదితరులున్నారు.

# కొల్లూరు మూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి విషయంలో భాగంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆలయ ఈవో కె.వినోద్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి శ్రీశ్రీశ్రీ విధుశేఖర సరస్వతి స్వామి వారిని దర్శించుకునేందుకు శృంగేరి వెళ్లిన నేపథ్యంలో కొల్లూరు శ్రీ మూకాంబిక అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ ట్రస్ట్ చైర్మన్ శాలువాతో సత్కరించి, ప్రసాదం అందజేశారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన అన్నదాన భవన్‌ను పరిశీలించి వేములవాడ రాజన్న ఆలయంలో నూతనంగా నిర్మించబోతున్న నిత్యన్నదాన సత్రం కూడా ఈ మాదిరిగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు



చేయాలని ఎమ్మెల్యే ఆర్కిటెక్, చీఫ్ ఇంజనీర్, స్థపతి, ఆలయ అధికారులకు సూచనలు చేశారు.

# పంట వ్యర్థాలను కాల్చకండి.. పర్యావరణాన్ని రక్షించండి

**-జిల్లా వ్యవసాయ అధికారి**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:
జగిత్యాల మండల రైతులు పంట వ్యర్థాలను సద్వినియోగం చేయడం ద్వారా పర్యావరణాన్ని సంరక్షి చేందుకు మీ సహకారాన్ని అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి కోరారు మానవజీవనానికి పర్యావరణం అతి ముఖ్యమైనది అని పంట వ్యర్థాలను కాల్చడం వల్ల వాయుమలినం ఏర్పడటం భూమి నాణ్యత తగ్గిపోవడం పర్యావరణ సమతుల్యతకు హాని కలగడం వంటి వివిధ సమస్యలు ఎదురవుతున్నాయి రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా వాటిని సేంద్రీయ ఎరువులుగా లేదా ఇతర పునర్వినియోగ పద్ధతుల్లో ఉపయోగించేందుకు కృషి చేయాలి అని పంట వ్యర్థాలను కాల్చడం వల్ల మట్టి లోపల ఉండే పోషకాలను నాశనం అవ్వడమే కాకుండా భవిష్యత్తులో పంటల దిగుబడి తగ్గిపోతుంది అన్నారురైతులు సమతుల్య వ్యవసాయ పద్ధతులను అమలు చేయడం ద్వారా మన భవిష్యత్తు తరాలకు మౌలిక వనరులు అందించగలుగుతామన్నారు రైతులు మరింత సమాచారం కోసం తమ మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు లేదా స్థానిక క్షేత్రాధికారులను సంప్రదించాలని కోరారు

# జాతీయ అవార్డు అందుకున్న కరాటే మాస్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనికి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ తగరపు శంకర్ గిచిన్ ఫునా కోషి ఎక్సలెన్స్ జాతీయ అవార్డు అందుకున్నారు. ఫిజికల్ ఎడ్యూకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత కొంతకాలంగా క్రీడారంగం అభివృద్ధి కోసం తగరపు శంకర్ చేస్తున్న విశిష్ట సేవలను, మార్షల్ ఆర్ట్స్ రంగం అభివృద్ధికి కూడా తన్వదేన క్షైలితో నిర్వహిస్తున్న కార్యచరణను గుర్తించి వెలుగు సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ ఈ అవార్డును ప్రకటించింది. ఆదివారం రాత్రి గోదావరిఖనిలోని ఆదిత్య హోటల్‌లో జరిగిన వెలుగు సామాజిక సేవా సంస్థ ఉగాది పురస్కారాల వేడుకల సందర్భంగా ఈ జాతీయ అవార్డును ముఖ్య అతిథుల చేతుల మీదుగా తగరపు శంకర్ అందుకున్నారు. ఈ సందర్భంగా తగరపు శంకర్‌ను వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు కొమురోజు శ్రీనివాస్, రంగు మల్లికార్జున గౌడ్, సదాశివుడు, బాబురావు, వడ్డేపల్లి సురేష్, కరాటే శ్రీనివాస్, పసుపులేటి శంకర్, పెద్దపల్లి యాదగిరి, మంతిని నాగరాజు, బోయబోతు రాము, కొయ్యడ శ్రీనివాస్ యాదవ్ అభినందించారు.




# ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

చందుర్తి,ఏప్రిల్28 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన, విద్యార్థులను సోమవారం, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ దేవాజం మాట్లా డుతూ, నిరంతరకృషి, అధ్యాపకుల ప్రోత్సాహంతో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో ఎంపీసీలో చిలుములు రాంచరణ్, బైపీసీలో ముదిగంపల్లి పావని, సీఈసీ లో పిట్టల, గ్రీష్మ, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో మ్యాదరి సృజన్ బైపీసీలో బత్తుల,సిరిచందన, సీఈసీలో మోత్కుపల్లి గౌతమి లు మంచి మార్కులు సాధించి, కళాశాల టాపర్లుగా నిలిచారని పేర్కొన్నారు. జిల్లాలోనే, చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ప్రథమ స్థానంలో నిలిచినదన్నారు. ఈ కార్యక్రమంలో, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డ వీరుని గడ్డ

చందుర్తి ఏప్రిల్ 28 : ప్రభాతవార్త:



చందుర్తి మండలం లింగంపేట శివారులోని వీరుని గడ్డ ప్రాంతం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది. స్థానికుల కథనం ప్రకారం అటవీ ప్రాంతం కావడంతో కొంతమంది యువకులు మధ్యాహ్నం వేల నుండి రాత్రి వరకు మద్యం, తో పాటు గంజాయి సేవిస్తున్నారు. ఆదివారం కొంతమంది యువతి, యువకులు కార్లు,ద్విచక్ర వాహనాల వచ్చి వెళ్తున్నారని, పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులుగా మారుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు దృష్టి సారించాలని ప్రాంతవాసులు కోరుకున్నారు, ఈ సందర్భంగా ఎస్ ఐ అంజయ్య మాట్లాడుతూ వీరుని గడ్డ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారిస్తామన్నారు,

# రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 5గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# అన్ని వర్గాల్లో ఉత్సాహం నింపిన రజతోత్సవ సభ

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ అన్ని వర్గాలలో ఉత్సాహాన్ని నింపిందని స్వచ్ఛందంగా తరలివచ్చి సభను సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ధన్యవాదాలు తెలిపారు. సోమవారం రాజగృహలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ సాధన కోసం ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించిన రజతోత్సవ సభలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ స్పీచ్ ప్రజల్లో ఉత్సాహం నింపిందని రజతోత్సవ సభకు ఎన్ని అడ్డంకులు పెట్టిన మంథని నియోజకవర్గం లోని కమాన్ పూర్, రామగిరి, ముత్తారం, మంథని, మల్హర్, కాటారం, మహా ముత్తారం, మహదేవ్ పూర్, పలిమేల మండలాల నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆటో డ్రైవర్లు వివిధ వర్గాలకు చెందిన వారు స్వచ్ఛందంగా తరలివచ్చి సక్సెస్ చేశారని ఆయన అన్నారు., గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలను కార్యకర్తలను అభిమానులను సభకు తీసుకువెళ్లి సభా సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాటను అర్థం చేసుకోవాలని ఆయన స్ఫూర్తితోనే ముందడుగు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన భీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివచ్చిన కార్మికులు కర్షకులు మేధావులు పార్టీ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఐఎన్‌టియూసి ఆర్జీ త్రీ సోషల్ మీడియా ఇంచార్జిగా మారుతి

రామగిరి ప్రభాతవార్త:



ఆర్జీ త్రీ సోషల్ మీడియా ఇన్చార్జిగా ఓసిపిటూలో పనిచేస్తున్న రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన మేకల మారుతి నియామకమయ్యారు. రాష్ట్ర మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, ఐఎన్‌టియూసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐన్టియుసి ఆర్జీ త్రీ, ఏపిఏ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని ఐఎన్‌టియూసి కార్యాలయంలో అందజేశారు. అనంతరం కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ యూనియన్ క్రమశిక్షణ లోబడి యూనియన్ సిద్ధాంతాలను, కార్యాచరణనను, కార్మికుల కోసం సాధించిన ఫలితాలను ఎప్పటికప్పుడు కార్మిక లోకానికి చెరవేస్తూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. నా మీద నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను ఐఎన్‌టియూసి కుటుంబ సభ్యుల సహకారంతో, క్రమశిక్షణతో నిర్వహిస్తానని తెలుపుతూ, ఇట్టి నియమకానికి కృషి చేసిన కేంద్ర ఐఎన్‌టియూసి నాయకులకు మరియు ఆర్జీ త్రీ, ఏపిఏ నాయకులు, సభ్యులకు మారుతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, జీఎం కమిటీ సభ్యులు ఎల్లంకి రామారావు, రెసిడెంటల్ కమిటీ సభ్యులు బత్తుల రమేష్, సత్రం సమ్మయ్య మరియు నాయకులు శ్రీనివాస్, సదానందం, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కాటం సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పోతారం గ్రామ కాంగ్రెస్ నాయకులు పులిగంటి రాజేశం తల్లి ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెల్కల జితేందర్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు నర్ల మల్లయ్య, మాజీ ఎంపిటిసి బండ సమ్మయ్య, నాయకులు చెల్కల ఓదెలు, కిషన్, ఒడ్నాల సమ్మయ్య, బత్తుల మల్లయ్య, జంగిటి తిరుపతి, ఇట్టం గట్టయ్య, బండ పోచాలు తదితరులున్నారు.

# వైద్యాధికారినిపై పెట్టిన తప్పుడు కేసును వాపస్ తీసుకోవాలి

## తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ (హెచ్1) యూనియన్ అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మణ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లా వైద్యాధికారినిపై పెట్టిన తప్పుడు కేసును వెంటనే వాపస్ తీసుకోవాలని తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ (హెచ్1) యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి ఆలూరి సీతారామయ్య డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. విధి నిర్వహణలో భాగంగా గోదావరిఖనిలోని ప్రైవేట్ ఆసుపత్రి తనిఖీ సందర్భంలో జిల్లా వైద్యాధికారినిపైనే దుర్భాషలాడి అధికారినిపైనే కేసు పెట్టడాన్ని వారు తప్పు బట్టారు. వైద్యాధికారినికి ఆసుపత్రి యాజమాన్యం బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ఆమెపై పెట్టిన తప్పుడు ఫిర్యాదును వాపస్ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ వాడడం తప్పని, ప్యాక్షనిస్టుల్లా వ్యవహరిస్తూ అధికారులను బెదిరింపులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆసుపత్రి యాజమాన్యంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ సలహాదారులు శ్రీనివాస్ వినీత్, సంపూర్ణ, ఉపాధ్యక్షులు అట్టెం నాగమణి, సరస్వతి, వసంత, లక్షీ ౖ, వీరేశం, శోభారాణి, ఎల్జెబత్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో దేశ వ్యాప్త టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలి

## ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



మే 20న జరుగనున్న దేశ వ్యాప్త టోకెన్ సమ్మెను సింగరేణిలో కార్మికులు జయప్రదం చేయాలని ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేకంగా తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను బేషరతుగా రద్దు చేయాలని, అలాగే మినిమం వేజెస్ 25వేల రూపాయలు చెల్లించాలని, వైద్య, విద్యాపరంగా కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణికి కొత్త బావులు!! ఇప్పించాలని, సొంత ఇంటి పథకం అమలు చేయాలని, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్‌ను రిఫండ్ ఇప్పించాలని కేంద్రానికి సంబంధించిన ప్రధానమైన 17 డిమాండ్లను పరిష్కరించాలని, షార్ట్ ౖటెమ్ ఎంప్లాయిమెంట్‌ను రద్దు చేయాలని, షిఫ్టు సమయాలను పెంచే చర్యలను విరమించుకోవాలని, మూడు నుంచి 400 మంది కార్మికులు ఉంటేనే కార్మిక సంఘం పెట్టుకోవాలని చట్టాలు తీసుకురావడానన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తెలిపారు. ఈ సమావేశంలో ఉప ప్రధాన కార్యదర్శి వైవి రావు, కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాజారత్నం, బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, ఉపాధ్యక్షులు బి.అన్నా రావు తదితరులున్నారు.

# రేపటి నుంచి ఉచిత సమ్మర్ క్యాంప్

## సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

రేపటి నుంచి స్థానిక డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో ఉచిత వేసవి క్రీడా శిబిరాన్ని ప్రారంభిస్తునట్లు సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి ఉద్యోగుల, పరిసర ప్రాంతంలో నివసించే పిల్లలకు వాలీబాల్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్‌లో 25 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల వారు నేడు ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

మంథని వార్త



# పాధి కూలీలను శ్రమదోపిడికి గురి చేస్తున్న ప్రభుత్వాలు

## -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్

మంథని రూరల్, ప్రభాతవార్త:



ఉపాధి కూలిలను ప్రభుత్వాలు శ్రమ దోపిడీకీ గురి చేస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. మంథని మండలం తోట గోపయ్య పల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ వేసవి కాలంలో కూలీలు ఎండలో మూడు కిలోమీటర్లు కాలినడకన నడిచి వెళ్లి అడవి ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఇంత దూరం ఎర్రటి ఎండలో కాలినడకన వచ్చి పనిచేసిన కూలిలకు గిట్టుబాటు కావడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని విమర్శించారు. వారం వారం ప్లే స్లిప్పులు వేతనాలు విడుదల చేసి సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు కన్వీనర్ గా తోట వెంకటేశం, సభ్యులుగా రమేష్ రెడ్డి, మల్లయ్య, సాయికుమార్, శ్రీను ఎన్నుకున్నారు.

# ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## ఆర్.జీ.త్రీ జి.యం

రామగిరి ప్రభాతవార్త:



వేసవి కాలంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే వేసవి శిక్షణలో భాగంగా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్.జీ3 ఏ.పి.ఏ ఏరియా ఆధ్వర్యంలో 202526 సంవత్సరానికి గాను 18 సంవత్సరాలలోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఈనెల 29వ తేది నుంచి 25 రోజుల పాటు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు వాలీబాల్, ఫుట్ బాల్, ఆర్చరీ (విలువిద్య), హాకీ మొదలగు క్రీడల్లో ఉచిత వేసవి శిక్షణ ఇవ్వడం జరుతుందని, ఇట్టి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆసక్తి ఉన్న 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలు తమ పేర్లను క్రీడల సమన్వయకర్త కె.నరసింహరెడ్డి సెల్ నెంబర్ 9440560259 వద్ద నమోదు చేయించుకోవాలని అన్నారు

# అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని జవహర్ నగర్ క్లస్టర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్తీర్ణత కార్డులను అందజేశారు. తల్లిదండ్రుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ షరీన్, కేంద్ర నిర్వాహకురాలు ముంజం రమాదేవితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని చెందోలి పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెందోలి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రంలోని ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు చేసిన దాన్య వివరాల గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు అధికారులు జారీ చేస్తున్న టోకెన్లు తేమ శాతం, గన్ని బ్యాగుల వివరాలు తెలుసు కున్నారు. ధాన్యాన్ని త్వరగా తూకం వేసి మిల్లులకు పంపించాలని సూచించారు అదే విధంగా ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వెంట ఆర్డిఓ, తాహసిల్దార్ వరందన్ ఉన్నారు.ఫాక్స్ సి ఇ వో హఫీజ్ పాషా, కొనుగోలు కేంద్రం సెంటర్ ఇంచార్జ్, రైతులు పాల్గొన్నారు

# రైతులు, హమాలీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



ధర్మపురి,ప్రభాతవార్త:

ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున మార్కెట్ యార్డులో రైతులు ధాన్యాన్ని విక్రయించే సమయంలో రైతులతోపాటు హమాలీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ సూచించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని స్థానిక తహసిల్దార్ కృష్ణ చైతన్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మజ్జిగ పాకెట్లను హమాలీలకు,రైతులకు పంపిణీ చేశారు. అలాగే ఓఆర్ఎస్ పాకెట్లను కార్యాలయంలో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ నాగ సంకీర్త్,అడాప్షన్ అధికారి రాము, ఏఎంసి కార్యదర్శి వెంకట నరసయ్య , వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం సీఈఓ అయ్యోరి రాజేష్ ఉన్నారు.

# నేడు నిర్వహించనున్న భూభారతిపై అవగాహన సమావేశం వాయిదా

ధర్మపురి, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం గురించి ధర్మపురి పట్టణంలో మంగళవారం నిర్వంచినన్న అవగాహన సమావేశాన్ని వాయిదా వేయడం జరిగిందని స్థానిక తహసిల్దార్ కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు.తదుపరి నిర్వహించనున్న సమావేశ తేదీని ముందుగానే ప్రకటిస్తామని ఇట్టి ప్రకటనలో ఆయన తెలిపారు.

# ఘనంగా పిఎస్ఆర్ వివాహ వార్షికోత్సవ వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,వెల్గటూర్ మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు బాపు ( పిఎస్ఆర్) వివాహ వార్షికోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.అభిమానుల సంబరాలు అంబరాన్ని తాకాయి, మండలంలోని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీఎస్ఆర్ అభిమాని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎలుక రాజు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,ఘనంగా వేడుకలు నిర్వహించారు,అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. పి.లవ కుమార్,యాదవ సంఘం నాయకులు ఎలుక భగవాన్ యాదవ్, జక్కుల రవికుమార్ యాదవ్,ఎలుక అంజయ్య యాదవ్, అల్లంల రాజయ్య యాదవ్, నాయకులు జాడి రాజేశం, చింతల అనిల్,మంచినీళ్ల కుమారస్వామి, జువ్వ లక్ష్మణ్, కోమటిపల్లి అఖిల్,ఆరెల్లి బాపురాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సీడ్ కంపెనీలు మూడు వేలు చెల్లించాలి

## కాంగ్రెస్ నాయకుడు దుగ్యాల

ప్రభాత వార్త ఎలిగేడు:

కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇవ్వడంతో సీడ్ కంపెనీలు రైతులకు మూడు వేల రూపాయలు మద్దతు ధర చెల్లించాలని యూత్ కాంగ్రెస్ నాయకుడు దుగ్యాల సంతోష్ రావు అన్నారు సోమవారం సీడ్ ధాన్యాన్ని పండించిన రైతులను కలిసి మాట్లాడారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సీడ్ కంపెనీలు రైతులు పండించిన ధాన్యం దిగుబడి తగ్గిందని సాకులు చెప్తున్నారన్నారు ప్రైవేట్ సీడ్ కంపెనీలు రైతులకు క్వింటాలుకు మూడు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు సీడు వడ్లు పండించిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు వీరి వెంట దుగ్యాల రామచంద్రరావు అమ్ముల చంద్రయ్య ఎనగంటి శ్రీకాంత్ ఎనగంటి క్రాంతి కుమార్ అమ్ముల కొమురయ్య అమ్ముల రాజులు ఉన్నారు

# యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త:



భరణి నక్షత్రం పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ మ్మ నరసింహ స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ యమ ధర్మరాజు ఆలయంలో సోమవారం అర్చకులు వేద పండితులు అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామి వారికి శ్రీ లక్ష్మీ మ్మ సూక్తం,మన్య సూక్తంతో అభిషేకం,ఆయుష్య హోమం



తదితర పూజలు నిర్వహిం చారు. అలాగే హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు యమ ధర్మరాజు ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి వారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

## టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ బైరెడ్డి, మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్రావు

ప్రభాతవార్త ఎలిగేడు:



ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు రైతులు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు ప్రజలకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపు కుంటున్నట్లు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్రావు అన్నారు సోమవారం ఎలిగేడులో విలేకరులతో మాట్లాడుతూ వారం నుండి కార్యకర్తలు పార్టీ శ్రేణులు నిద్రాహారాలు మాని ప్రజలను తరలించడానికి శాయశక్తుల కృషి చేసిన గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు కేసీఆర్ ప్రసంగంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసం ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం ప్రారంభిస్తామన్నారు

# ధర్మపురి వార్త



# ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం

## తహశీల్దార్ వరందన్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



వేసవిలో ప్రజల, ప్రయాణికుల దాహం తీర్చేందుకు రవీందర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తాహసిల్దార్ వరందన్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట వద్ద రవీందర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా తాహసిల్దార్ పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులు, ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని చలివేంద్రం నిర్వాహకుడు రవీందర్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ నరసాపురం రవీందర్ ను ఈ సందర్భంగా తాహసిల్దార్ అభినందించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడూరి సత్యనారాయణ,బిజెపి మండల అధ్యక్షులు కట్ట మహేష్, చెవులమాద్ది శ్రీనివాస్, అంకం భూమయ్య, పెనాల అశోక్, చిర్ర గంగాధర్, వేల్పుల రాజేష్, పిట్టల శ్రీనివాస్,సింహాచలం సత్యనారాయణ, మహంకాళి చంద్రశేఖర్,గంగాధర మధుసూదన్, లక్కకుల వెంకటేష్,సంగేమ్ కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు

# మే డే పోస్టర్ ఆవిష్కరణ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం మే డే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ మేడే కార్యక్రమాన్ని అన్ని మండలాల్లో విజయవంతంగా నిర్వహించాలని, మేడే జెండాను ఆవిష్కరించాలని కోరారు. ప్రతి కార్మికుడు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, మండల కన్వీనర్ రాచర్ల సురేష్, నాయకులు గురిజాల శేఖర్,నిమ్మ గంగాధర్, బైర కమలాకర్, క్యాస శంకరయ్య,వడ్లూరి మధు,సుంకే ప్రకాష్,కట్కూరు మల్లయ్య, ఆత్మకూరి రాజేశం,సిగిరి రాజ్ కుమార్, వడ్డేపల్లి ఆనందం,బొమ్మన నరసయ్య, బొమ్మన చింటూ, బొమ్మన ప్రదీప్, లింగయ్య,దొండ సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూ భారతి చట్టం

- రెండంచెల అప్పీలు వ్యవస్థతో రైతులకు మేలు
- అందరికి కనబడేలా భూముల వివరాలు
- కలెక్టర్ పమేలా సత్పతి

వీణవంక, ప్రభాత వార్త:





నిర్ణీత గడువులోగా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం వీణవంక మండలంలోని చల్లూరు రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడుతూ... ధరణి చట్టంలో నిబంధనలు సరిగా లేకపోవడంతో తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే వారన్నారు. కేవలం కలెక్టర్ కే బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి దరఖాస్తులు పరిష్కరించలేకపోయామని అన్నారు. ధరణి చట్టంలో ఉన్న 33 మాడ్యూల్స్ లో తమ సమస్య ఏ మాడ్యూల్ లోకి వస్తుందో తెలియలేదన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించి, వారి సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలో సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించలేదని, భూ భారతి చట్టంలో మాత్రం పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ధరణి చట్టంలో మాదిరి కాకుండా నూతన చట్టంలో క్షేత్రస్థాయిలో సర్వే చేసి విచారణ జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు చేయనున్నట్లు వివరించారు. నూతన చట్టంలో మాత్రం రెండంచెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారని అన్నారు. భూమి సవరణల కోసం దరఖాస్తు చేసుకుంటే 60 రోజుల్లోగా సమస్య పరిష్కారం అయ్యేలా చట్టం రూపొందించినట్లు వివరించారు. రైతులు తమ భూ సమస్యలకు తహశీల్దార్ వద్ద న్యాయం జరగలేదనుకుంటే ఆర్డీవో వద్దకు, అక్కడ సంతృప్తి చెందకుంటే కలెక్టర్ వద్దకు వెళ్లి భూమి ట్రిబ్యునల్ అప్పీలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. నూతన చట్టంలో అబాదీ, వ్యవసాయేతర భూములు, నివాస స్థలాలకు హక్కులు కల్పించనున్నట్లు వివరించారు. ఆధార్ మాదిరి భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి భూ కమతానికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఏటా భూ మార్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు తదితర నీటి వనరుల రిజిస్టర్, ప్రభుత్వ భూముల రిజిస్టర్, పహాణీ వంటి రికార్డులను మెయింటైన్ చేస్తారని తెలిపారు. గతంలో భూమి దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదని, భూ భారతి ప్రవేశపెట్టే ముందు తహశీల్దార్, ఆర్డీవోలకు డెలిగేసిన్ ఆఫ్ పవర్స్ ఇవ్వడం ద్వారా గతంలో కలెక్టర్ లాగిన్ లో 11 వేల దరఖాస్తులు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య రెండు వేలకు తగ్గిందన్నారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని, అందరి దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్, సహకార సంఘం అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. సోమవారం పట్టణంలోని చందనంపేట రైతు వేదికలోరాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)!! చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సు కు ముఖ్యఅతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరయ్యారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, భూముల మ్యాప్ జియో ట్యాగింగ్ తో పాస్ బుక్కులు జారీ చేస్తామని వివరించారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని, భూమి హక్కులు ఎలా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేస్తారని వివరించారు . పాసుపుస్తకాలలో భూమి పటం ఉంటుందని స్పష్టం చేశారు. భూ సమస్యల పరిస్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రిజిస్ట్రేషన్ అనంతరం భూధార్ కార్డుల జారీ చేస్తుందని తెలిపారు. ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు ఉంటుందని వివరించారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్స్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర



ప్రభుత్వం సరైన ప్రణాళికతో భూభారత చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తారని వివరించారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, ఇన్చార్జి తహసిల్దార్ విజయ్ భాస్కర్ రెడ్డి, అధికారులు సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-ఎస్పీ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్ బిఎస్ లత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరీ బాధ్యత అనీమద్యం సేవించి వాహనాలు నడుప రాదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. రహదారి ప్రమాదాలను తగ్గించాలి. జగిత్యాల జిల్లా.ఎస్పీ అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా కలిసి సోమవారం జిల్లా అధికారులు పోలీస్ అధికారుల. తోసమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం జగిత్యాల జిల్లా మీటింగ్ నిర్వహించిన జిల్లాలో రోడ్ ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని డిపార్ట్మెంట్స్ తోకలిసి పని చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కోరారు. జిల్లా రహదారి భద్రత సమీక్ష, సమావేశం కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. 2021 నుండి ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాలను సమీక్షి ంచారు. ఈ ఈ ఆర్ బి అధికారులతో జగిత్యాల జిల్లాలో ప్రమాదం జరిగే లోకేషన్స్ గుర్తించి నివారణ నిర్మాణాల కోసం టెండర్లు పిలిపించి చెప్పారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ , జాతీయ రహదారి మాట్లా డుతూ కొత్తగా నిర్మాణం అయ్యే దారిలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డి టి ఓ శ్రీనివాస్ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వాళ్ళ నీ రెండో సారి పనిష్మెంట్ ఇచ్చినకా లైసెన్స్ రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో అడిష నల్ కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ మన అందరి బాధ్యత. వచ్చే మీటింగ్ నాటికి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ లతో రావాలని అన్ని డిపార్ట్మెంట్ నీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు. మున్సిపల్ కమిషనర్స్ పోలీస్ జిల్లా అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# భూ భారతి చట్టంతో రైతులకు మేలు

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

ఎండపల్లి, ప్రభాతవార్త:



భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ ఓ ఆర్ భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు, మండలంలోని రాజారాంపల్లి ఎస్ఆర్ గార్డెన్ లో సోమవారం నిర్వహించిన భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టం అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని, పారదర్శకత, జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ స్థానం అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాడి గోపిక జితేందర్ రెడ్డి , ఇంచార్జి తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో నరేష్ కుమార్ వ్యవసాయ అధికారి మహేష్, అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు,

# ధాన్యం దళారుల పాలు..
# రైతుల కష్టం కన్నీళ్ళ పాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం దళారుల పాలు అవుతుంది. కష్టపడి పంట పండించిచడం ఒక ఎత్తు అయితే, అమ్మడం పెద్ద సమస్యగా మారింది. మండలములో కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. అవి నత్త నడకన నడుస్తున్నాయి. అధికారుల అలసత్వం ఒక కారణం అయితే, కేంద్రాల వద్ద నిర్వాహకుల నిరక్ష ్యం ఇంకో కారణం. ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకూడదని కొనుగోలు కేంద్రాలను సకా లములో ప్రారంభించిన అనుకున్న రీతిలో కొనుగోళ్లు జరగడం లేదు. కొన్ని గ్రామాల్లోని కేంద్రాల్లో ఒకటి రెండు లారీలా ధాన్యం తూకం వేసి నిర్వాహకులు మిల్లులకు తరలించారు. జిల్లా అధికారుల ఆదేశాలు కఠినంగా ఉన్న క్షేత్ర స్థాయిలో పని జరగడం లేదని రైతులు వాపోతున్నారు. మండల స్థాయి అధికారుల నిరక్ష ్యం కొట్టిచ్చినట్లు కనబడుతుంది. పర్యవేక్షణ సరిగా లేక కేంద్రాల వద్ద ఏకంగా దళారులు ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి తూకం వేస్తున్న నిర్వాహకులు ఆచేతన స్థితిలో ఉంటున్నారు. కేంద్రాల్లో అరకొర వసతులు కూడా మరో కారణం. కొన్ని గ్రామాల్లో హమాలీలు, గోనె సంచుల కొరత తూకానికి ఆలస్యం ఒక కారణం. ప్రధాన సమస్య లారీలు. పరిచయాలు ఉన్న కేంద్రాల నిర్వాహకులకు లారీ నిర్వాహకులు రోజు కొక్కటి చొప్పున పంపిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో లారీలు సకాలములో రాక పోవడముతో తూకం వేసిన ఉన్న ధాన్యపు సంచులు కేంద్రాల్లోనే ఉంటున్నాయి. దళారులకైతే ప్రతి రోజు లారీలు అడ్వాన్సుగా ఉండటంతో మర్మం ఏమిటని రైతులు వాపోతున్నారు. రోజు కోసారి వాతావరణం లో మార్పుల వల్ల కేంద్రాల వద్ద ఆర బోసిన ధాన్యానికి ఇబ్బందులు తప్పడం లేదు. కనీసం టార్పాలిన్లు కూడా అందించక పోవడముతో రైతుల ఇబ్బందులు అంతా ఇంతా కాదు. నిర్వహణ సరిగా సాగకపోవడముతో రైతులు కూడా ధళారులను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు రైతుల అవస్థలను అర్థం చేసుకొని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ మండల రైతులు కోరుతున్నారు. పేరుకు మాత్రమే ఇప్పటి వరకు 28 కేంద్రాలలో దాదాపు 20 వేల క్వింటాల్ల వరి ధాన్యం కొనుగోళ్లు జరిగినట్లు సమాచారం. వ్యవసాయం మీద ఆధారపడ్డ పెద్ద గ్రామాల్లోని కేంద్రాల్లో దాదాపు 10 నుండి 20 లారీలా ధాన్యం తూకానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారుల్లో చలనము వస్తుందో లేదో వేచి చూడాలని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగం తోనే సమాన హక్కులు

**రాజ్యాంగ పరిరక్షణఅందరి బాధ్యత**

**అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి**

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:








అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే ప్రతి ఒక్కరికి సమాన హక్కులు తోపాటు బాధ్యతలు నిర్వర్తిస్తున్నామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల రూరల్ మండలం ధరూర్ లో సోమవారం జై బాపు..జై భీమ్ జై సంవిధాన కార్యక్రమంలో భాగంగా సోమవారంమాజీ మంత్రివర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ధరూర్ శివారులోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అంబేద్కర్ ఆలోచన విధానం వర్ధిల్లాలి..అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం..రాజ్యాంగాన్ని రక్షిద్దాం అంటూ నినాదాలు చేశారు.ఉరకలెత్తిన ఉత్సాహంతో ధరూర్ శివారులోని ఎస్ ఆర్ ఎస్పీ కాలువ నుండి జగిత్యాల జాతీయ రహదారి వెంట వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీ జెండాలు.. అంబేద్కర్, మహాత్మ గాంధీ చిత్ర పటాలు.. రాజ్యాంగ ప్రతులు పట్టుకొని, నినాదాలు చేస్తూ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. జై బాపు..జై భీమ్, జై సంవిధా న్ పరిశీలకులు అంజన్ కుమార్ హాజరయ్యారు.అనంతరం అంబేద్కర్ నగర్లో నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..అంబేద్కర్ కృషి తోనే అన్ని వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగ రచన తోనే సమాన హక్కులు పొందుతున్నారు.నాలుగు దశాబ్దాలుగా జీవన్ రెడ్డి అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం, అభివృద్ధికి జీవన్ రెడ్డి పాటుపడ్డారు.ధరూర్, నర్సింగాపూర్ గ్రామాల్లో అభివృద్ధి చేసింది జీవన్ రెడ్డి మాత్రమే అని, గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు.దళితులకు స్థానిక ఉద్యోగాల్లో అవకాశం కల్పించేందుకు జీవన్ రెడ్డి కృషి చేయాలని కోరారు.అంబేద్కర్ రాజ్యాంగ రచనతోనే తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ చొరవతోనే ఏర్పడింది.కుల, మతాల పేరు మీద చిచ్చుపెడుతూ యువతను పెడదారీ పట్టిస్తూ ఓట్లు అడుగుతున్న బీజేపీ కి యువతనే తగిన గుణపాఠం చెప్పాలి.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరిట ఓట్లు దండుకున్నారు.పదేళ్ల నుండి అభివృద్ధి చేయకుండ, అభివృద్ధి ముసుగులో కాంగ్రెస్ కు వచ్చిన ఎమ్మెల్యే ను మీది ఏ పార్టీ అని ప్రజలు నిలదీయాలి అని పిలుపునిచ్చారు.పదేళ్ల నుండి అభివృద్ధి ఎందుకు చేయలేదని నిలదీయాలని పిలుపునిచ్చారు. కులాలకు, మతాలకు అనుగుణంగా పదవులు పొందటానికి కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం.అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా కు గుణపాఠం చెప్పాలి.రాజ్యాంగాన్ని గౌరవిద్దాం.. గల్ఫ్ బాదితుల కోసం కొట్లాడి, రూ.5 లక్షల పరిహారం అందజేయడానికి జీవన్ రెడ్డి కృషి చేయాలి.ప్రజా నాయకుడు జీవన్ రెడ్డి..జీవన్ రెడ్డి వెంట అడుగు జాడల్లో నడుస్తాం..జగిత్యాల అభివృద్ధి కోసం జీవన్ రెడ్డి నాలుగు దశాబ్దాలుగా కృషి చేస్తున్నారు.పదవి ఉన్నా.. లేకున్నా జీవన్ రెడ్డి ప్రజల మధ్యలో ఉంటూ.. ప్రజల సమస్యల కోసం కృషి చేస్తున్నారు.నిరుపేదల గుండెల్లో కొలువైన నాయకుడు జీవన్ రెడ్డి..నాలుగు దశాబ్దాలుగా జీవన్ రెడ్డి పోరాటం చేస్తున్నారు. పుల్వామా సంఘటనలో మృతి చెందిన అమరుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు అందరికన్నా ముందు స్పందించి, లక్ష విరాళం అందజేసినిన నిజమైన దేశ భక్తుడు జీవన్ రెడ్డి. జై బాపు..జై భీమ్, జై సంవిధా న్ పరిశీలకులు అంజన్ కుమార్ మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్రంలో జీవన్ రెడ్డి పదవులకే వన్నె తీసుకు వచ్చారు.జీవన్ రెడ్డి మంత్రి గా కరీంనగర్ నుండి హైదరాబాద్ కు రాజీవ్ రహదారి వేశారు..ఊరూరా రోడ్లు వేశారు. కరీంనగర్ నుండి జగిత్యాల్ డబుల్ రోడ్డు వేశారు..జీవన్ రెడ్డి జన నాయకుడు..ఎమ్మెల్సీ గా బీ ఆర్ ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎండగట్టి, పోరాటం చేశారు.అంబేద్కర్ రాజ్యాంగ రచనతోనే స్వేచ్ఛ, స్వాతంత్రం అనుభవిస్తున్నాం..రాజ్యాంగంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించినందుకు రాజ్యాన్ని మార్చుతారా..అని ప్రశ్నించారు.భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొనిఅమెరికా మహిళలకు ఓటు హక్కు కల్పించింది.భారత రాజ్యాంగం ఒక భగవద్గీత..ఖురాన్, బైబిల్..నేటి తరానికి రాజ్యాంగం గొప్పదనాన్ని, గాంధీజీ చూపిన అహింసా బాటను చూపాల్సిన అవసరం ఉంది.మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..రాజకీయాలకు అతీతంగా ధరూర్, నర్సింగాపూర్ గ్రామల ప్రజలు అండగా నిలిచారు అని గుర్తు చేశారు.అహింసాయుతంగా దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన బాపూజీ ఆదర్శనీయం.కశ్మీర్ ను భారత దేశంలో అంతర్భాగంగా చేసుకునేందుకు పండిట్ జవహర్లాల్ నెహ్రూ కృషి చేశారు.కాశ్మీర్ విదేశాంగ విధానం, రక్షణ భారత దేశం అదుపులో ఉండేలా విధానాలు రూపొందించారు.ఇందిరా గాంధీ దుర్గా మాతా గాభారత దేశం వైపు కన్నెత్తి చూడకుండా పాకిస్థాన ను ముక్కలు చేసి, బంగ్లాదేశ్ ను ఏర్పాటు చేశారు.పహల్గావ్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ప్రతి భారతీయుడి ఖండించాలి..పాకిస్తాన్ భారత దేశం పై దొంగ దెబ్బ తీస్తోంది. దేశ ఐక్యత, సార్వభౌమత్వం కాపాడుకునేందుకు పాకిస్తాన్ పై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలుస్తాం.నవ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందించిన ఫలాలు యావత్ భారత ప్రజలు అనుభవిస్తున్నారు. రాష్ట్రాల ఏర్పాటు..కేంద్ర ప్రభుత్వ ఏర్పాటు రాజ్యాంగంలో పొందుపర్చారు.నరేంద్ర మోదీ ప్రధాని గా ఉన్నారంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం చలువే.కేంద్ర ప్రభుత్వ మంత్రిగా అమిత్ షా అంబేద్కర్ ను అవమానించడం భారత సమాజాన్ని అవమానించడమే..హిందూ దేవుడిని, ముస్లిం అల్లాహ్, క్రైస్తవులు బైబిల్ కొలిస్తే వచ్చే ఎంత పుణ్యం వస్తుందో రాజ్యాంగం తో అంత పుణ్యం వస్తుంది..రాజ్యాంగాన్ని కాపాడలేని వారు.. నిభందనలు పాటించని వారు భారత పౌరుడు కాదు.. మాట్లాడే అర్హత లేదు .రాజ్యాంగ నిభందనలు పాటించకుండా కాంగ్రెస్ ముసుగు వేసుకునీ వారికి మాట్లాడే హక్కు లేదుపదేళ్లు అధికారంలో ఉండి..ఏం అభివృద్ధి చేసినవ్ అని ప్రశ్నించారు. కనీసం రోడ్లు మరమత్ కూడా చేపట్టలేదు.విద్యుత్ అంతరాయం లేకుండా సబ్స్టేషన్ ఏర్పాటు చేసిన.ఇళ్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మాణం చేపట్టాలని హైదరాబా మినహా కేవలం నూకపల్లి లో 4000 ఇళ్లు ఎక్కడా లేని విధంగా నిర్మాణం చేపట్టినం.ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే జీవన్ రెడ్డి కి పేరు వస్తుందని, డబుల్ బెడ్ రూమ్ తెర పైకి తీసుకు వచ్చారు.ఇందిరమ్మ గృహ సముదాయం స్థలం విలువనే 4లక్షలు ఉన్నది.జగిత్యాల నియోజక వర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..వై ఎస్ రాజశేఖర్ రెడ్డి నియోజక వర్గం పులివెందులతో పోటీ పడి, జగిత్యాలను అభివృద్ధి చేసిన.ఉచిత విద్యుత్ ఇవ్వాలని సంకల్పించింది కాంగ్రెస్ పార్టీ.కళ్ళెం కాడ వడ్లు కొనుగోలు చేసింది కాంగ్రెస్ పార్టీ.ఉచిత గృహ విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం తప్పా..బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రుణ మాఫీ చేయలేక చేసేందుకు చేతులు ఎత్తేసింది..కాంగ్రెస్ పార్టీ 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేస్తోంది.ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తల పై ఉంది.బీ ఆర్ ఎస్ హయాంలో నర్సింగ పూర్ గుట్టలు తవ్వేశారు.పదేళ్లు ధరణి నీ అడ్డం పెట్టుకొని, భూమి అన్యాక్రాంతం అయితే, ప్రభుత్వ నికి తిరిగి భూమి అప్పగిస్తే తప్పా అని నిలదీశారు.పదేళ్లు పదవిలో ఉండి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లో మౌలిక వసతులు కల్పించలేకపోవడం నీ అసమర్థత.. కాదా అని నిలదీశారు.పదేళ్లు నిద్ర పోయి నీ వైఫల్యాలు కప్పి పుచ్చుకునేందుకు అభివృద్ధి పేరిట కాంగ్రెస్ ముసుగు వేసుకున్నావ్.పదేళ్లు బీ ఆర్ ఎస్ తో పదేళ్లు పోరాటం చేసినం.పదేళ్లు పోరాటం చేసిన వారికి హక్కు ఉంటదా..మొన్న కాంగ్రెస్ లోకి వచ్చిన వారికి హక్కు ఉంటదా అని ప్రశ్నించారు.2017 నుండి కాంగ్రెస్ పార్టీ లో ఉన్న వారికే కాంగ్రెస్ పార్టీ పై హక్కు ఉంటది..బతుకచ్చినోడు..బతుకచ్చినట్టు ఉండాలి..పొట్టకూటి కోసం వచ్చినాడు..ఇళ్లను ఆక్రమించుకుంటే చూస్తూ ఊరుకుంటామా అని జీవన్ రెడ్డి అన్నారు.అనంతరం జై బాపు..జై భీమ్, జై సంవిధా న్ పరిశీలకులు అంజన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో శీలం సురేందర్, కొలుగూరి శివ కుమార్, శీలం మల్లేశం, నర్సయ్య, బండ శంకర్ గాజంగి నందయ్య, గోపి రాజిరెడ్డి, కల్లేపల్లి దుర్గయ్య, జున్ను రాజేందర్, కొం ద్ర జగన్, చాంద్ పాషా, గంగాధర్, మహేష్, చందా రాధ కిషన్, నరేష్, రాజిరెడ్డి, రాజశేఖర్, రఘువీర్ గౌడ్, గుండా మధు, నల్ల స్వామి రెడ్డి, సింగరావు, మొగిలి, ముఖేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ర్యాంకు లో పేదింటి విద్యాకుసుమం

*మునుగోడు ఏప్రిల్ 28 ప్రభాత వార్త*



మునుగోడు మండల కేంద్రానికి చెందిన పేదింటి విద్యా కుసుమం దుబ్బ సాయి శ్రీ వర్షిత్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో వృత్తి విద్య కోర్సు ను పూర్తిచేసి 991/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచారు.ఈ నెల 26వ తారీఖు శనివారం రోజున హైదరాబాదు తెలంగాణ టూరిజం ప్లాజా లో ఏర్పాటు చేసిన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు ఇంటర్మీడియట్ ప్రతిభ పురస్కారాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా విద్యార్థిని,విద్యార్థులకు ప్రతిభ పురస్కారంతో పాటు పదివేల రూపాయల నగదు చెక్కులను అందజేశారు.సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు ఆయన ప్రతి ఒక్కరికి శుభాభినందనలు తెలిపారు.విద్యార్థి దశ నుండే చదువు మీద ఆసక్తి ఉంటే ఎన్నో ఉన్నతమైన పదవులను ఛేదించవచ్చని అత్యున్నతమైన పదవులు కూడా సాధించవచ్చని విద్యార్థులకు సూచన చేశారు. ప్రస్తుత 202425 విద్యా సంవత్సరం 84 శాతం పై చిలుకు బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారని ఈ ప్రతిభకు కారణం ఉపాధ్యాయులేనని వారిని పొగడారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీధర్, టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మిత సబర్వాల్ ఐఏఎస్,బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలా మాయాదేవి ఐఏఎస్,బీసీ గురుకులాల సెక్రటరీ సైదులు,మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రంలో బిజెపి నాయకుల పర్యవేక్షణ

*గట్టుప్పల్,28ఏప్రిల్,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలంలోని తెరటిపల్లి గ్రామంలోని వడ్ల కొనుగోలు



కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ,మండల నాయకులు సోమవారం పర్యవేక్షించారు.రైతులు ఎంతో కష్టపడి బోర్ల సాగుచేసిన పంటలను,ఎండిపోయిన బోర్లమధ్య కంటికి రెప్పలా కాపాడుకున్న వరి పంటలను కొనుగోలు చేయలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండటంపై బిజెపి నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.రైతులను ఆదుకోవడానికి తక్షణమే అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేయాలని బిజెపి డిమాండ్ చేసింది.అకాల వర్షానికి పంట తడిచిన పక్షంలో ఆ భాధ్యత పూర్తిగా అధికారులదేనని స్పష్టం చేశారు. కిసాన్ మోర్చా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు కుండెం శ్రీశైలం,పగిళ్ల శ్రీనుల ఆధ్వర్యంలో ఈ పర్యవేక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావుల యల్లప్ప,జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, మండల ప్రధాన కార్యదర్శి నాగులగాని శ్రీను,ఏలె మారయ్య,భీమగాని జంగయ్య, పగిళ్ల శంకర్,వర్కాల నరసింహ,మండలి శేఖర్,బూత్ అధ్యక్షులు కట్ట యాదగిరి,దెందే నాగరాజు, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడికి నిరసనగా ,అమరులైనవారి ఆత్మశాంతికి

*చండూరు,28ఏప్రిల్,ప్రభాతవార్త:*

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడికి నిరసన తెలుపుతూ, దాడిలో మృతి చెందినవారికి ఆత్మశాంతి కలగాలని కోరుకుంటూ సోమవారం నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చండూరు ఆర్యవైశ్య సంఘం సభ్యులు చండూరులో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఉగ్రవాదుల చర్య హేయమైనదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తేలుకుంట్ల జానయ్య,తడకమల్ల శ్రీధర్, తాడిశెట్టి సంతోష్,ఆర్మవైశ్య చండూరు పట్టణ నాయకులు పాల్గొన్నారు.